# సాక్షి
## మానవ హక్కుల నిఘా

NEWSLETTER - 42 ✡ BI MONTHLY ✡ FOR PRIVATE CIRCULATION ONLY ✡ JUNE - JULY2009


# 20 సంవత్సరాలు నిండిన

# SC/ST అత్యాచారాల నిరోధక చట్టం 1989









# సాక్షి
## మానవ హక్కుల నిఘా

NEWSLETTER - 42 ✡ BI MONTHLY ✡ FOR PRIVATE CIRCULATION ONLY ✡ JUNE - JULY2009


## 20 సంవత్సరాలు నిండిన SC/ST అత్యాచారాల నిరోధక చట్టం 1989









# సాక్షి
## మానవ హక్కుల నిఘా

NEWSLETTER - 42 ✡ BI MONTHLY ✡ FOR PRIVATE CIRCULATION ONLY ✡ JUNE - JULY2009


# 20 సంవత్సరాలు నిండిన SC/ST అత్యాచారాల నిరోధక చట్టం 1989









# సాక్షి
## మానవ హక్కుల నిఘా

NEWSLETTER - 42 ✡ BI MONTHLY ✡ FOR PRIVATE CIRCULATION ONLY ✡ JUNE - JULY2009


# 20 సంవత్సరాలు నిండిన SC/ST అత్యాచారాల నిరోధక చట్టం 1989









...✍ - వి. నందగోపాల్

62 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దళితుల యొక్క సాంఘిక, ఆర్థిక రాజకీయ పరిస్థితులలో, వారి హక్కులు అనుభవించడంలో ఎంతవరకు మార్పు వచ్చింది ? అని వెనక్కి తిరిగి చూస్తే, గుర్తించినంత, తగినంత మార్పు దళిత సమాజంలో కనిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. దళిత, గిరిజనుల హక్కులు కాలరాయబడుతూ, అస్పృశ్యులుగా వెలివేయబడి, ఊరికి ఉత్తరాన ఉన్న వాడలను సభ్యసమాజంలోకి తీసుకువచ్చి, సాటి మనుషులుగా వారిని గుర్తించాలనే సంకల్పంతో అంటరానితనాన్ని నిరోధించే ప్రయత్నంలో భాగంగా పౌరహక్కుల పరిరక్షణ చట్టాన్ని చేసినప్పటికీ, ఈ చట్టాన్ని ఉపయోగించుకున్నదీ, న్యాయాన్ని పొందినదీ మరియు చట్టాన్ని అమలు పరచింది కూడా అంతంత మాత్రమే. ఆ అంటరాని వారిగా పరిగణింపబడిన దళిత, గిరిజనులపై జరిగే దాడులు, దహనకాండలు, సాంఘిక బహిష్కరణలు, అత్యాచారాలు, ఆస్తుల విధ్వంసాలు, వారి సంస్కృతికి, గౌరవానికి ప్రతీకలైన గుర్తులను ధ్వంసం చేయడం, వారికున్న అవకాశాలను పొందుట నుండి నిరోధించడం, మోసపూరితమైన చర్యలతో వారి మాన, ప్రాణ, ఆస్తిహక్కులను కాలరాయడం మొదలైన చర్యలనుండి దళిత, గిరిజనులను రక్షించి, నిందితులకు శిక్షలు విధించి, బాధితుల హక్కులను పునరుద్ధరింపచేయడానికై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టాన్ని రూపొందించడం జరిగింది. అయితే ఈ చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు నిండిన సందర్భంగా గత అనుభవాలు, ప్రస్తుత పరిస్థితులను సమీక్షించినప్పుడు చట్టంలో ఉన్న అత్యాచారాలు జరిగిప్పుడు బాధితులకు చట్టంలో నిర్ధారించబడిన న్యాయంగానీ, నిందితులకు శిక్షలుగానీ, కౌంటర్ కేసులు పెట్టడం వంటి, కొత్త నేరాలు దళిత, గిరిజనులపట్ల జరుగుతున్నాయని మనకు విధితమవుతుంది. ఉదాహరణకు సాంఘిక సంక్షేమ శాఖవారు ఇచ్చిన రిపోర్టులో చూసినట్లయితే 2008 సంవత్సరములో జనవరి నుండి డిసెంబర్ నెలవరకు మొత్తం 4157 అత్యాచార కేసులు నమోదు కాగా, అందులో 1783 కేసులను తప్పుడు కేసులుగా చూపి, కొట్టివేయడం జరిగింది. అయితే, ఈ 1783 కేసుల్లో 1332 కేసులను సమీక్షించగా, ఇంకా 1004 కేసులు విచారణ స్థాయిలోనే పెండింగ్‌లో ఉన్నాయి. అంటే మొత్తం నమోదయిన కేసుల్లో 43% కేసులను తప్పుడు కేసులుగా కొట్టివేయడం జరిగింది. దీనిని బట్టి సంవత్సరంలో 100కి 43 మంది బాధితులు ఎటువంటి న్యాయం పొందకుండా మొదటి అడుగులోనే అణచివేయబడుతున్నారని దీనిని బట్టి మనకు అర్థమవుతుంది. ఇలాంటి పరిస్థితులను చూసినప్పుడే “చట్టం ఉన్న వాళ్ళ చుట్టం” అనే నానుడి వాస్తమనిపిస్తుంది. ఈ చట్టంలో ఉన్న నిబంధనలు చూసినప్ప ఇంత శక్తివంతమైన చట్టం మరొకటి లేదనిపిస్తుంది కానీ, అమలు మాత్రం నేతి బీర చందమే. అందుకే ఈ చట్టాన్ని “ కాగితపు పులి ” అభివర్ణించారు మేధావులు. అమలు పరచావలసిన పోలీస్, ప్రభుత్వ అధికారులు, న్యాయవ్యవస్థ పటిష్టంగా అమలు పరచడంలో విఫలమవుతూనే, దానిని నీరు గార్చడంలో ప్రముఖపాత్రను పోషిస్తుండడం, జరుగుతుండడం ఈ స్వతంత్ర్య భారతావనికే సిగ్గుచేటు. మరోవైపు చట్టం యొక్క పటిష్టమైన అమలుకొరకు, అందులో కొన్ని సవరణలు మరియు కొన్ని క్రొత్త నేరాలు, వాటికి శిక్షలను పొందుపరచడం గురించి దళిత సంఘాలు, ఉద్యమాలు తీవ్రమైన కృషి చేస్తుండడం హర్షనీయం. ఇవన్నీ ఒక వంత్తైతే ఈ చట్టం యొక్క అమలుకోసం దళిత, గిరిజనులు, దళిత సంఘాలు, ఉద్యమాలు, దళిత మేధావులు ఐక్యంగా కృషి చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. ఈ చట్టాన్ని వదలి భారతదేశ సార్వభౌమత్యాన్ని, సమైక్యతను, సమతను పెంపొందించుటలో భాగంగా ఈ చట్టం యొక్క అమలుకే తమ కృషి చేస్తారని ఆశిద్దాం...

## దళిత్ కాల్ లైన్

**మీ గ్రామంలో దళితులపై జరిగే ఏవిధమైన దాడులనైనా వెంటనే సాక్షి మానవ హక్కుల నిఘాకు తెలియజేయాలంటే ఉచిత ఫోన్ కాల్ లైన్ నెంబరు : 18004255535 నంబరుకు చేయవలసినదిగా కోరుతున్నాము. ఈ నెంబరుకు BSNL Land లైన్ ద్వారా మాత్రమే చేయవచ్చు. ఏ ఇతర ఫోనుల నుండైనా చేయదలచుకొంటే 040-27737093 కి చెయవలెను. మీ సమస్యలపై అవసరమైన సలహాలు అందజేయడం మా బాధ్యతగా భావిస్తాము.**

ఇట్లు

సాక్షి మానవ హక్కుల నిఘా

# సవరణ జరగాల్సింది చట్టంలోనా సమాజంలోనా ?

...✍- డా॥ ఘంటా చక్రపాణి

విధినిర్వహణలో ఉన్న బ్యాంకు అధికారి తన మాట వినలేదని ఒక పార్లమెంటు సభ్యుడు అతని చెంపచెల్లుమనిపించాడు. బ్యాంకు ఉద్యోగులు ఇది అరాచకమని, అమానుషమని సమ్మెకు దిగి దేశవ్యాప్త ఆందోళన మొదలుపెట్టడంతో సదరు ఎం.పి.ఆ అధికారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల (నిరోధక) చట్టం మోపాడు.

దళిత వెనుకబడిన వర్గాలకు చెందిన నేతలు కొందరు బాడుగులను మరిచి పాలకపక్షాలడుగులకు మడుగు లొత్తుతూ, తొత్తులుగా మారుతున్నారని దళితులు, బడుగు జీవుల ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారని రాసిన ఒక పత్రికపై దాడిచేసిన ఒక దళిత నేత అనుచరులు ఆ పత్రికకు, అట్లాంటి వార్తలు రాసే మీడియా సంస్థలకు గట్టి హెచ్చరిక చేశారు. పత్రికలపై దాడి ప్రజాస్వామ్యం పట్ల దాడి అని గగ్గోలెత్తిని పాత్రికేయులు దిష్టిబొమ్మలు దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. ఆ నిరసన తమను అవమానించే ఉద్దేశంతో కూడుకున్నదని సదరు దళితనేత ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టం ప్రయోగించి ఆ పత్రిక సంపాదకుడితో సహా మరికొందరిని కటకటాల వెనుకకు పంపించాడు.

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఉంటున్నా ఒక (మాజీ) సినీనటి ఇంట్లో దళిత బాలికల్ని వెట్టిచాకిరీకి కుదుర్చుకొని నానా చిత్రహింసలకు గురిచేసి వేధిస్తే ఆ పసిపిల్లలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకున్ననాథుడు లేడు. ఆ కేసు ఏమయ్యిందో అటు దళిత నేతలకు, ఇటు దళిత ఎంపీలకూ తెలియదు.

ఆదొక్కటే కాదు రాష్ట్రం ప్రతిరోజు వందలాది నేరాలు దళితులమీద అమలవుతున్నాయి. వేలాది మంది ఈ దేశంలో ప్రతినిత్యం వేధింపులకు, అత్యాచారాలకు గురవతూనేవున్నారు. అయినప్పటికీ దళితులకు రక్షణ కల్పించి న్యాయం చేయడానికి ఏ చట్టమూ సహకరించడం లేదు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల (నిరోధక) చట్టం 1989 రూపొంది సిరిగ్గా రెండు దశాబ్దాలయ్యింది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు సరిగ్గా పనిచేస్తే ఈ చట్టం ఇప్పటికీ తన లక్ష్యం సాధించి వుండాలి. కానీ అలా జరుగలేదు సరికదా, ఇప్పుడు చట్టాన్నే ఎత్తివేయలన్న ప్రయత్నం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్లో బి.సి. సంక్షేమ సంఘంతో సహా పలు అగ్రవర్ణ సంఘాలు, ఆ వర్గం మేధావులు, రాజకీయ నాయకులు ఈ చట్టాన్ని పూర్తిగా రద్దుచేయాలని అంటున్నారు. సోషలిస్టులుగా చెలామణి అవుతున్న జాతీయ నాయకులు, కమ్యూనిస్టులుగా కాలం వెళ్ళబుచ్చుతున్న నేతలు వారివారి పార్టీలు కూడా తరచూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చట్టం దుర్వినియోగం అవుతున్నందున పునరాలోచన చేయాల్సింన అవసరం వుందని కొందరు మేధావులు (దళితులతో సహా) సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఈ విమర్శలు, విశ్లేషణలు ఒకరకంగా ఆ చట్టంలో ఉన్న బలానికి, శక్తికి అద్దంపడతాయి. గతంలో మరే చట్టమూ రూపొందనంత పటిష్టంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల (నిరోధక) చట్టం రూపొందించి. అయితే గడిచిన ఇరవై సంవత్సరాల అమలు తీరును, అనుభావాన్ని పరిశీలిస్తే "చట్టం బలంగా ఉండి అమలు తీరు అధ్వానంగా ఉందని" అర్థమవుతుంది. వ్యవస్థలో, మానవ సంబంధాల్లో ఆలోచనా ధోరణిలో మార్పు రానంతవరకు ఏ చట్టమైనా వుట్టి చిత్తు కాగితమేనని అర్థమవుతోంది.

**చట్టం నేపథ్యం :**

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టం మిగితా చట్టాల్లాగా ప్రజాసంక్షేమం కోసం రాజ్యం స్పందించి తీసుకువచ్చిన చట్టంకాదు. ఈ చట్టానికి దేశంలో దళిత ఉద్యమాలకు ఉన్నంత సుదీర్ఘ చరిత్ర ఉంది. అనేక పోరాటాలు, ఉద్యమాల తరువాత ఆత్మగౌరవంకోసం, తలెత్తుకు నిలబడడం కోసం ఈదేశంలో దళితులు తపిస్తోన్న తరుణంలో ఈ చట్టం ఒక ఊతంకర్రగా వచ్చిందే తప్ప, పాలక వర్గాలు చిత్తశుద్దితో ప్రతిపాదించిందికాదు. దేశంలో ఎమర్జన్సీ తరువాత కాంగ్రెస్ పార్టీకి శాశ్వతంగా విదేయులుగా ఉండే ఒక ఓటు బ్యాంకును తయారుచేయడం కోసం స్వర్గీయ ఇందిరాగాంధీ పూనుకున్నారు. ప్రధానిగా ఉన్న ఆమె తన 20 సూత్రాల పథకంలో, ఆ తరువాతి ప్రణాళికల్లో కొన్ని కీలక పథకాలను రూపొందించారు. ముఖ్యంగా భూపంపిణీ, గృహవసతి వంటి వాటితో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో దళితులకు ఉపకరించే కొన్ని చర్యలు చేపట్టారు. ఒక రకంగా 1970లలో వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాలు, ఆర్థిక, సామాజిక అసమానతల్ని కేంద్రంగా చేసుకొని విస్తరిస్తోన్న పోరాటాలు దేశాన్ని అతలాకుతలం చేస్తోన్న తరుణంలో దళితులు, ఆదివాసీలు వాటికి ఆకర్షితులు కాకుండా కట్టడి చేయవచ్చని ఆమె భావించారు. దేశంలో 30 శాతందాకా ఉన్న ఈ వర్గాలు ఉద్యమమార్గం పడితే దేశం అల్లకల్లోలం అవుతుంది. అప్పటికే సామ్యవాద, ప్రత్యామ్నాయ రాజకీయ వ్యూహాలతో పావులు కదుపుతున్న "జనతా" రాజకీయాలకు ఇది ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంపై ఆశలు వదులుకోవలసివస్తుంది. ఇటువంటి రాజకీయ సందర్భంలో ఆమె గరీబీ హఠావోతో పాటు దళిత జన సంక్షేమం ప్రధానమైనా రాజకీయ అస్త్రాలుగా సంధించారు.

అవసరాలు ఎలాంటివైనా ఈ చర్యలన్నీ దళితులు, ఆదివాసీలకు కొంతమేరకైనా ఉపయోగపడింది వాస్తవం. ఒకవైపు ప్రభుత్వ రంగంలో అప్పటికీ చిన్నవో, చితకవో ఉద్యోగాలు సంపాదించుకున్న దళితులు, మరోవైపు ఇందిరమ్మ సంక్షేమ పథకాలతో ఆరా, కొరా భూములు పొందిన వాళ్ళు, ఇళ్లు పొందినవాళ్లు, వెట్టి చాకిరీ నిర్మూలనతో వృత్తి–ఊడిగం నుంచి విముక్తి పొందిన వాళ్ళు తలెత్తుకు జీవించేతొలి అవకాశం వచ్చింది. ఆ కాలంలోనే అప్పటిదాకా తమ అరికాలికింద అణిగిమణిగి చెప్పుల్లా బతికిన వాళ్ళు తమ చెప్పుచేతల్లో ఉండకుండా పోవడం ధనిక, భూస్వామ్య అగ్రకులాలకు, ఆమాటకొస్తే మిగతా గ్రామీణ వ్యవసాయ కులాలకు, బలిసిన బీసీ కులాలకు కంటగింపయ్యింది. వేల సంవత్సరాల బానిసల చరిత్రను వచ్చిన చిన్నచిన్న అవకాశాలతో తిరగ రాసుకోవాలన్న తపన, తాపత్రయం దళిత వర్గాల్లో పెరిగింది. ఇంతకాలం కనీస హక్కులు లేని ఆలగాజనం ఆత్మగౌరవంతో నిలబడడం కులాహంకారానికి తలవంపుగా తోచింది. ఈ క్రమంలో దాడులు, దౌర్జన్యాలు, వెలివేతలు, గ్రామబహిష్కరణలు, అత్యాచారాలు కోకొల్లలుగా వెల్లువెత్తాయి. పిప్రే, కారంచేడు, బెల్చి, కిలవన్మేని ఇట్లా దేశవ్యాప్తంగా వందలాది దాడులు, హత్యాకాండలు సాగాయి. 1980వ దశకం పూర్తిగా అటు ప్రజా ఉద్యమాలతో, ఇటు దళితుల ప్రతిఘటనా పోరాటాలతో రక్తసిక్తమైపోయింది. అప్పటిదాకా ఉన్న అంటరానితనం నిర్మూలనా చట్టం (1955)గా అమలులో ఉండి, 1976లో పేరుమార్చిన పౌర హక్కుల రక్షణ చట్టం (1955) దళితులకు రక్షణ కల్పించలేకపోయింది.

సరిగ్గా ఇదేకాలంలో అంబేద్కర్ భావజాలం దేశ వ్యాప్తంగా ఉప్పెనలా ముంచెత్తింది. ఒక దశాబ్దకాలంలో దేశంలోని అనేక భాషల్లోకి అంబేద్కర్ రచనలు అనువాదంకావడం, చదువుకున్న దళిత యువత ఆ భావజాలం పట్ల ఆసక్తి పెంచుకోవడంతో దళితుల పోరాటాలు ఆత్మగౌరవ పోరాటాలుగా, హక్కుల ఉద్యమాలుగా మారాయి. ఇదే సమయంలో అంబేద్కర్ శత జయంతి (1989) రావడం దళితుల విశ్వాసం పొందడానికి ఒక కొత్త పాచిక అవసరమయ్యింది. అదే ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల (నిరోధక) చట్టం 1989 రూపంలో ముందుకొచ్చింది.

కొన్ని సార్లు దళితులు నిర్ణయాలు తీసుకునే హోదాల్లో ఉన్నప్పుడు ప్రయోజనకరమైన రీతిలో వ్యవహరించే అవకాశం వుందనేది ఈ చట్టం రూపకల్పనలో రుజువయ్యింది. ముఖ్యంగా దళిత ఉద్యమాల్లోంచి వచ్చిన నాయకులు మంత్రులుగా, అధికారులుగా ఉన్నత స్థాయి పదువుల్లో ఉండడం వల్ల ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టం పకడ్బందీగా రూపొందింది. అయితే అమలు చేసే యంత్రాంగం దళితులది కాకపోవడమే గాక స్వభావరీత్యా దళిత వ్యతిరేక వర్గాలకు చెందింది కావడం వల్ల చట్టం అమలుకాక పోకవడమే కాకుండా చట్టాన్నిపూర్తిగా తుంగలో తొక్కే ప్రయత్నాలు సాగుతున్నాయి.

ప్రభుత్వం ఇస్తోన్న లెక్కల ప్రకారమే కేవలం 3.75 శాతం కేసుల్లో మాత్రమే నిందితులకు శిక్షపడుతోంది. దేశంలో సాధారణ ఐ.పి.సి. సెక్షన్ల కింద నమోదయిన నేరాలకు 40 శాతం పైగా శిక్షలు పడుతోంటే ఈ చట్టం కింద అతి స్వల్పమైన స్థాయిలో శిక్షలుపడడం న్యాయపండితులకు కూడా అంతుచిక్కని విషయంగా తయారయ్యింది. ఈ చట్టం కింద నమోదయిన నేరాలు 75 శాతం నుంచి 77 శాతం దాకా కనీస విచారణకు నోచుకొకపోవడం న్యాయవ్యవస్థకే ప్రశ్నార్ధకం. ప్రభుత్వాలు చట్టం సూచించినట్టుగా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటుచేసిన ప్రత్యేక కోర్టులుగా పరిగణిస్తూ (డిసిగ్నేటెడ్) కేసులు బదిలి చేసిన చోట్లల్లో కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడం మన న్యాయ వ్యవస్థ ఆలసత్వానికి అద్దం పడుతున్నాయి. అందుకే జస్టిస్ కృష్ణయ్యర్ వంటి మేధావి న్యాయ కోవిదుడు ఈ చట్టం ఆచరణలో Impotent and Ineffectual గా మారిపోయిందని వాపోయాడు. రాజస్థాన్‌కు చెందిన దళిత మానవ హక్కుల ఉద్యమనాయకుడు పి.ఎల్. మిమ్రోత్ రాసిన "దళిత్ ఉత్పాదన్ ఔర్ వేధిక్ ఉపచార్" పుస్తకానికి ముందుమాట రాస్తూ ఇదొక "కాగితపు పులి" గా మారిపోయిందని కూడా కృష్ణయ్యర్ అన్నారు.

**అమలులోనూ కుల వివక్ష :**

చట్టాన్ని పటిష్టంగా రూపొందించుకున్నా చిత్తశుద్ధితో అమలు జరుపకపోతే ఫలితం ఇలాగే ఉంటుంది. ఈ చట్టం మన సమాజంలో అత్యంత అణచివేతకు గురవుతున్న ప్రజలకు సంబంధించింది. అదే సమయంలో అణచివేతకు పాల్పడుతున్న అగ్రవర్ణాలకు వ్యతిరేకమైంది. ఈ అగ్రవర్ణాలే తరతరాలుగా ఈ దేశంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థను నడిపిస్తున్నాయి, ఈ దేశాన్ని గడిచిన 60 సంవత్సరాలుగా పరిపాలిస్తున్నాయి. పాలనా రంగాల్లో అడుగడుగునా ఈ వర్గాలే అధికారం చెలాయిస్తున్నాయి. చట్టాన్ని అమలు చేసే అన్ని విభాగాల్లో ఈ వర్గాలే అన్ని స్థాయిల్లో ఉన్నాయి. ఈ వర్గాలకు ఉన్న మెదడు కులపూరితమైందే తప్ప ప్రజాస్వామికమైంది కాదు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్ని రంగాల్లో ఎంతో కొంత మార్పు వచ్చింది కానీ మనుషుల్లో కులానికి సంబంధించి అవగాహన, సామాజిక స్పృహ రాలేదు. మనుషుల్ని, వ్యవస్థల్ని ప్రజాస్వామ్యీకరించే ప్రయత్నం జరుగలేదు. మనుషులు ప్రజాస్వామిక విలువలు ఆచరించాలంటే ఆయా వ్యవస్థల్లో ప్రాతినిధ్యం ప్రజాస్వామికంగా వుండాలి. అధికారుల్లో పోలీసుల్లో, న్యాయవ్యవస్థలో ప్రజాస్వామిక ప్రాతినిధ్యం పెరగాలి అది జరగలేదు. ఎవరైనా ప్రయత్నించినా జరుగడంలేదు. కులవ్యవస్థ ప్రభావం అంత బలమైంది. గతంలో కె.ఆర్. నారాయణన్ న్యాయమూర్తుల నియామకంలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రాతినిధ్యం ఉండాలని కాంక్షించినందుకు అప్పటి అగ్రవర్ణ ప్రధానన్యాయమూర్తి అగ్రహం వ్యక్తం చేయడం, ఈ దేశంలోని మీడియా, మేధావి వర్గం

(✍ తరువాయి 6వ పేజీలో....)

# దళిత - గిరిజన రక్షణ చట్టం అమలౌతున్నదా?

...✍- సారంపల్లి

1989 దళిత గిరిజన (అత్యాచారాల నిరోధక) చట్టం ద్వారా దళిత గిరిజనులను కులం పేరుతో కాని, జాతి పేరుతోగాని వేధించిన వారిపై కేసులు నమోదు చేసి వారికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. 1989లో చేసిన ఈ చట్టం నేటికి 20 సంవత్సరాలవుతున్నది. ఈ 20 సంవత్సరాలలో ఈ చట్టం క్రింద రాష్ట్రంలో 20వేల కేసులు నమోదు అయ్యాయి తప్ప దళితులకు, గిరిజనులకు రక్షణ రీత్యా ఒరిగిందేమీలేదు. ఈ చట్ట ప్రకారం రాష్ట్రంలో 17 ప్రత్యేక సెషన్స్ కోర్టులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, మ.నగర్, కర్నూలు, సంగారెడ్డి, కడప, కరీంనగర్, కృష్ణా, నిజామాబాద్, అనంతపూర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం మరియు తూర్పు గోదావరి మిగిలిన జిల్లాల్లో డిజిగ్నేటెడ్ సెషన్స్ కోర్టులు పనిచేస్తున్నాయి.

1955లో పౌరహక్కుల పరిరక్షణ చట్టం దాదాపుగా పై చట్టంలాగే పనిచేసింది. ఆ చట్టంలోని మూడవ విభాగంలో అంటరానితనం, ప్రార్థనా మందిరాలకు వెళ్ళకుండా నిరోధించడం, హోటళ్ళకు వెళ్ళకుండా నిరోధించడాన్ని నేరంగా పరిగణిస్తారు. దీనికి ఆరు నెలల జైలు శిక్ష, రూ. 500లు జరిమానా వుంటుంది.

1978 నుండి రాష్ట్రంలో ప్రత్యేక సంచార న్యాయస్థానాలు 22 జిల్లాల్లో ఏర్పాటుచేశారు (హైదరాబాద్ మినహా) ప్రపంచంలో ఏ ధనిక, పేద దేశాల్లో లేని విధంగా భారత దేశంలో దళితులయెడల చూపుతున్న వివక్ష అత్యంత హీనంగా వుంది. మనిషిని, మనిషి తాకరాదన్న భావం ఈ దేశంలో ఫ్యూడల్ వ్యవస్థనుండి విస్తృతంగా విస్తరించింది. దీని నివారణకు జ్యోతిరావుపూలే మొదలు మహాత్మాగాంధీ వరకు అనేక మంది మహనీయులు ఈ వివక్షతకు వ్యతిరేకంగా పెద్ద పెద్ద ఉద్యమాలు చేశారు. ప్రజలను చైతన్యపరచాలని చేసిన కృషి నేటి పరిస్థితులను గమనిస్తే విఫలమైందన్నట్టు అర్థమౌతుంది. పైగా నేటి ఆధునిక సమాజంలో (టెక్నాలజీ అభివృద్ధి అయిన) ఈ వివక్షత మరింత పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. దళిత, గిరిజన, వివక్షత తలకెక్కిన వారు సాగిస్తున్న హింసాకాండ తక్కువేమీ కాదు. ఒళ్ళు జలదరించే సంఘటనలు కూడా సాగుతున్నాయి. ముఖ్యంగా దళిత మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు, అరాచకాలు అంతులేకుండా వున్నాయి. గతంలో జరిగిన అనేక ఘటనలు మన కళ్ళముందు వుండగానే నేటికీ ఆ హింసా ప్రవృత్తి కొనసాగుతూనే వుంది. ముఖ్యంగా పాలక పక్షాలుగా వున్నవారు ఈ హింసాత్మక సంఘటనలకు బాధ్యులవుతున్నారు. కొన్ని సందర్భాల్లో తమ చేతికి మట్టి అంటకుండా దళితులలో కొందరిని అనుయాయులుగా మార్చుకొని వారితో దళితులపైన దాడులు సాగిస్తున్నారు.

తరాలు మారినా సమాజంలో పాదుకున్న అంటరానితనం నిర్మూలన మాత్రం జరుగలేదు. రాజ్యాంగంలో 17-20 ఆర్టికల్స్ రూపొందించినా వీటిని అమలుచేసే నాథుడు లేడు. దళితుల సంతృప్తికోసం చట్టాలు వుండగానే తిరిగి చట్టాలు చేస్తూ వారిని సంతృప్తిపరుస్తున్నారు. 1989 దళిత గిరిజన అట్రాసిటీ చట్టం కొందరికి కక్ష సాధించుకోవడానికి ఉపయోగపడుతున్నది. దళితేతరులు ఎవరైనా, పాలనకు లొంగి వుండని వారిపై పాలక పక్షం ఈ చట్టం క్రింద కేసులు పెట్టి వారిని లొంగతీసుకోవడం కూడా సాగుతున్నది. షెడ్యూలు కులాల సర్వతోముఖాభివృద్ధికి సాంఘిక సంక్షేమ శాఖ అంకితమై వున్నదని చెపుతున్నారు. అయినా అనాధ బాలలకు చదువులు, జోగినీలకు పునరావాసం, వెట్టిచాకిరి నుండి విముక్తి , బిచ్చగాండ్ల వేరివేత లాంటి ఎన్ని పథకాలు తెచ్చినా ఏవీ దళితుల వద్దకు వెళ్ళడంలేదు. చివరకు వీరి పేరుతో వున్న ఇండ్ల స్థలాల కేటాయింపులు, ప్రభుత్వ పథకాలు ఏవీ వీరికి అందడంలేదు. వీరి రక్షణకు "ఆనంద నిలయాలు" అంటూ అందమైన పేర్లు పెట్టి వాటికి ఏటా 7,8 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. 2007 - 08లో 21 మంది వెట్టిచాకిరి కార్మికులకు ప్రభుత్వం పునరావాసం కల్పించిందట. 2008-09 సంవత్సరంలో ఏ ఒక్క కేసు నమోదు కాలేదు. 2004-05లో మాత్రమే 50మంది జోగినీ మహిళలకు పునరావాసం కల్పించారు.

అనేక పోరాటాల ఫలితంగా దళితుల రక్షణకు రాష్ట్ర కమీషన్ వేశారు. మొదట దీనికి చైర్మన్‌గా పున్నయ్యగారు వున్నారు. పున్నయ్యగారి పదవీ కాలం ముగిసిన తర్వాత ఆ స్థానం ఖాళీగా వుంది. అనంతరం పెద్ద ఉద్యమం సాగిన తర్వాత నాగార్జునగారిని చైర్మన్‌గా వేశారు. అతను 2009 ఎన్నికల సమయంలో ఆ పదవికి రాజీమానా చేసి శాసనసభ్యులుగా పోటీచేసి ఓడిపోయారు. ఇప్పటికీ ఆ కమీషన్ చైర్మన్ స్థానం ఖాళీగానే వుంది. చైర్మన్ స్థానం ఖాళీగా వున్నకాలంలో వచ్చిన ఫిర్యాదులకు అతీగతీలేదు. అందుకే నేడు 1989 ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టంక్రిందనే 20వేలకేసులు నమోదు అయ్యాయి. ఈ చట్టం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 13.63 కోట్లు మాత్రమే వ్యయం చేశారు. 2007-08లో రూ.18.12కోట్లు, 2008-09లో 24.97కోట్లు కేటాయించారు. దీనిలో 13.52 కోట్లుమాత్రమే ఖర్చు చేశారు. అత్యాచార బాధితులకు ఉచిత నగదు సహాయం, ఉచిత న్యాయ సహాయంకు 2006-07లో రూ. 76లక్షలు, 2007-08లో రూ.76లక్షలు, 2008-09లో రూ. 1.36కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ చట్టం కింద 2008-09 పోలీసు శాఖలో స్పెషల్ సెల్ నిర్వహణకు రూ. 12.50 కోట్లు ఖర్చు చేశారు. ఈ కేటాయింపును పరిశీలిస్తేనే చట్టం ఎంతగా దళితులకు ఉపయోగపడుతుందో అర్థమౌతుంది.

2006-07లో ఈ చట్టం క్రింద 2131 కేసులు, 2007-08సం.లో 3480కేసులు, 2008-09 సం.లో 4157 కేసులు రిజిస్టర్ అయ్యాయి. పై గణాంకాలు పరిశీలిస్తే కేసులు పెరుగుతున్నాయే తప్పా తగ్గడంలేదు. ఎందుకు పెరుగుతున్నట్లు? చట్టం యొక్క ఉద్దేశ్యం నేరాలను అరికట్టడం. కాని చట్టాన్ని అమలు

(✍ తరువాయి 9వ పేజిలో....)

(✍ 4వ పేజి తరువాయి భాగం...)

ఆందోళన చెందడం మనం చూశాం. ఇది భారత సామాజిక వ్యవస్థలో ఉన్న అప్రజాస్వామిక కుల అహంకారానికి ఒక మచ్చుతునక. ఈ కారణాల వల్లనే ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టానికి గ్రహణం పట్టింది. కుల ముద్రతో పక్కన పెట్టే ప్రయత్నం జరుగుతోంది.

ఈ దేశంలో దళితుడిపై ఒక అగ్రవర్ణంవాడు మృగంలా ప్రవర్తిస్తాడు, దాడిచేస్తాడు, చెరుస్తాడు, వరికేస్తాడు. బాధిత కుటుంబం బావురుమంటుంది. పోలీసు స్టేషన్‌కు వెళుతుంది. అక్కడి పోలీసువాడు వారి కులహంకారంతో ఆధిపత్యం చేస్తాడు. జులుం చెలాయించి కేసు మాయించే ప్రయత్నం చేస్తాడు. మరీ ఏ హక్కుల సంఘమో దళిత సంఘమో పోరాడితే తప్ప నూటికి ఒక కేసు కూడా నమోదుకాదు. కేసు కోర్టుకువెళుతుంది. ఈలోపు సాక్షులను, బాధితులను వేధించడం మొదలవుతుంది. బెదిరించడం, భయపెట్టడం, పనిలోంచి, ఊరిలోంచి వెలివేయడం, కొన్నిసార్లు కొనేయడం రాజీచేయడం జరుగుతుంది. అయినా వినకపోతే కేసు కోర్టుకెక్కుతుంది. అక్కడ మరో అగ్రవర్ణం వాడు నల్ల కోటులో ప్రత్యక్షమై పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కేసును చీల్చిపారేస్తాడు. ప్రశ్నలతో వేధించి తన కుల అహంకారం చాటుకుంటాడు. భాదితులతో శత్రుత్వం లేకపోయినా నిందితులు తన కులం వాళ్ళవడం వల్లనో, బాధితుడు తన వ్యతిరేక వర్గం వాడు కావడం వల్లనో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మానసికంగా న్యాయం పక్షన కాకుండా కులం పక్షానే వుంటాడు. అందుకే ఈ కేసుల వాదనకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాలని చట్టం చెపుతోంది. మీటిని ఏ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు అమలు చేయడంలేదు. ఇకపోతే న్యాయమూర్తులు. వారిగురించి చెప్పడానికి ఏముంటుంది. వాళ్ళు కులమత భావాలకు అతీతులు కాదు గాదా...!

**ఇప్పుడేం జరగాలి**

ఇన్ని ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి ఈ దేశంలో ఎంత మంది దళితులు పోరాడగలరు, ఎంత మంది బాధితుల తరుపున సాక్షులుగా నిలబడగలరు. భూస్వామి పొలంలో పనిచేస్తే తప్ప బతకలేని స్థితిలో ఎంతమంది న్యాయపోరాటానికి సిద్ధపడగలరు అన్న విషయాలు ఆలోచించాలి. ఎందరు అగ్రవర్ణాలపట్టులో, పాలనలో ఉన్న గ్రామాల్లో వారికి వ్యతిరేకంగా కేసులు వేసి బతకగలరు అన్నది గమనించాలి. ఆర్థికంగా ఏ ఆధారమూ లేని దళితులకు జీవనాధార వనరులైన భూమి, ఉపాధి గ్యారెంటీ లేకుండా కేవలం చట్టం చేసి ప్రయోజనం లేదని గుర్తించాలి. మనిషి మౌళికంగా ఆర్థికంగా స్వతంత్రుడుగా ఉన్నప్పుడు మాత్రమే చట్టాన్ని ఉపయోగించుకోలరు. ఆ దిశగా ఉద్యమాలు ఆలోచన చేయాలి.

చట్టంలో ఉన్న మరో గొప్ప విషయం ఆర్థిక పరిహారం బడుగు దళితులకు ఉన్న ఆర్థిక అభద్రతను దృష్టిలో వుంచుకునే ఈ చట్టంలో పరిహారం గురించి ప్రస్తావించారు. కానీ కేసులు రిజిస్టర్ అయి, ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్.) నమోదు అయితే తప్ప ఎంతో కొంత పరిహారం అందదు. అయినా అది ఆ కుటుంబ పోషణకు, భద్రతకు, పోరాటానికి సరిపోదు. పరిహారం ఇవ్వాల్సి వస్తోంది కాబట్టి పోలీసులు కేసులు నమోదుచేసి, కోర్టుదాకా తీసుకెళ్ళడంలేదన్న విమర్శకూడా ఉంది. న్యాయబద్ధంగా వుండి పరిహారం నిజాయితీగా చెల్లిస్తూపోతే ఈ ఇప్పుడున్న బడ్జెట్ సరిపోదు. దళితుల మీద అన్ని దాడులు జరుగుతున్నాయి మరి. ఇది అమలు చేసే ప్రయత్నాలు జరగాలి. కేసుల్లో సాక్షి మొదట చెప్పిందే చివరి వరకు పరిగణనలోకి తీసుకోవాలి. సాక్షులను పదే పదే కోర్టుకు పిలిచి వేధించడం ఆపాలి. కేసులను విచారించే అధికారం కేవలం డిఎస్‌పి, ఎఎస్‌పి స్థాయి అధికారులకే వుంది. ఇది సి.ఐ స్థాయి అధికారులకు బదిలీచేయాలన్న డిమాండ్ వుంది. కానీ కిందిస్థాయి అధికారుల్లోనే ప్రలోభాలు ఎక్కువ అన్న విమర్శ వుంది. ఈ విషయంపై కూడా కులంకుషంగా చర్చజరగాలి. కేసులు కోర్టుల్లో వాదించే పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకంలో కూడా వారి సామాజిక నేపద్యాన్ని పరిగణలోకి తీసుకోవాలి. ఇక్కడ ప్రభుత్వం కంటే ప్రజాసంఘాలు, పౌరసమాజం క్రియాశీలంగా వ్యవహరించి, న్యాయ సహాయం అందించే ప్రయత్నం చేయాలి. ఇట్లా అనేక విషయాలపై సమగ్రమైన చర్చ జరగాలి.

కేవలం చర్చలు, ప్రత్యమ్నాయ చట్టాలే కాకుండా ప్రత్యమ్నాయ ప్రజా ఉద్యయాలు కూడారావాలి. ఇప్పుడు చట్టంలో చేయాల్సిన మార్పుల గురించి దేశవ్యాప్తంగా దళిత సంఘాలు, పౌరసమాజంలో చర్చజరుగుతొంది. అదే స్థాయిలో అగ్రవర్ణాలు కూడా ఈ చట్ట సమీక్షను కొరుతున్నాయి.

కాబట్టి ముందుగా చట్టాన్ని అమలు చేయాలన్న ఉద్యమం రావాలి. కేసులను విచారించాలన్న డిమాండ్ రావాలి. చట్టం సూచించినట్లుగా అడుగడుగునా దళితులకు సహకరించే వ్యవస్థ ఏర్పాటు జరగాలన్న చర్చ జరిగి చట్టాన్ని నూరుశాతం అమలు చేయాలన్న ప్రయత్నాలు సాగాలి. అదే దశలో చట్టంలో ఉన్న లొసుగులు, లోపాలు ఎత్తిచూపాలి. భేషజాలు లేకుండా చట్టం సామాన్యుడు ఉపయోగించుకున్న దానికంటే, స్వార్థపరులు దుర్వినియోగం చేస్తున్న సందర్భాలను కూడా దళిత ఉద్యమాలు నిలదీయగలగాలి. అప్పుడే సమాజంలోని ప్రజాస్వామ్య శక్తుల నుంచి, ప్రజల నుంచి కూడా మద్దతు ఉంటుంది.

మరొవైపు చట్టాన్ని, ఈ చట్టం నేపద్యాన్ని పర్యవసానాలను ప్రభుత్వం, ప్రజాసంఘాలు ప్రచారం చేయాలి. ప్రజలను సాంస్కృతికంగా కులం నుంచి కుల అహంకారం నుంచి వియుక్తం చేయగలిగే ఉద్యమాలు చేపట్టాలి. ఆ దిశగా వస్తొన్న ఉద్యమాలను కాపాడుకోవాలి. అత్యంత అప్రజాస్వామికమైన కులం నుంచి విముక్తి కానంత వరకు మన సమాజంలో ప్రజాస్వామ్యం బతకడం, ప్రజలు బాగుపడడం కష్టమైన పని. ఈ దిశగా ప్రజా ఉద్యమాలు రావాలి. సమాజంలో మార్పు లేనంతవరకు చట్టంలో మార్పులు తేవడం వల్ల ప్రయోజనం శూన్యం.

... - వి. నందగోపాల్

భారతదేశంలో జరిగే నేరాలన్నింటినీ నిర్వచించి శిక్షించే చట్టం భారతీయ శిక్షాస్మృతి చట్టము Indian Penal Code 1860 గా అందరికీ తెలిసిన విషయమే. భారతదేశం పరాయి దేశస్తుల పాలన క్రిందవున్నప్పుడు పరాయి దేశస్తుడైన లార్డు మెకాలే రూపొందించిన చట్టం ఇది. ప్రభుత్వ వ్యతిరేక నేరాలకు, దోపిడి, దొంగతనాలకూ, శరీర హింస సంబంధిత నేరాలకూ సంబంధించి అనేక సెక్షన్లతో వివరంగా వ్రాయబడిన చట్టం ఇది. ఎక్కువగా ఆంగ్లేయుల పాలనాభవితకు, మాన ప్రాణ ఆస్తుల రక్షణకు సంబంధించి వారి అనుభవాల నుండి రూపొంధించిన చట్టంగా కనిపిస్తుందిగాని, మన సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరమైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన ఆనవాళ్ళు ఎక్కడా కనిపించవు. సమాజంలోని నిమ్నవర్గాలపట్ల పెత్తందారి కులలవారు జరిపే అనేక సాంఘిక వివక్షతలకు, అత్యాచారాలకు, అన్యాయాలకు సంబంధించిన నిర్వచనాలుగాని, దానికి విధించకలిగిన శిక్షలుగాని మనకు కనిపించవు. డా॥ బి. ఆర్. అంబేద్కర్‌గారి సారధ్యంలో రూపొందించబడిన రాజ్యాంగంలో శతాబ్ధాలుగా అణచివేయబడిన, వివక్షత గురిచేయబడిన అనేక సామాజిక వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను గుర్తించి రక్షణ ఇవ్వబడింది. సమాజంలో సాంఘిక వివక్షకు, అంటరానితానానికి గురిచేసి వెలివేయబడిన అనేక సమూహాలను షెడ్యూల్డు కులాలుగాను మరియు షెడ్యూల్డ్ తెగలుగాను గుర్తించి ఇతర సమాజిక వర్గాలతో సమానంగా అభివృది క్రమంలోనికి తీసికొని రావడానికి అనేక హక్కులు కల్పించడం వాటి అమలుకు చట్టాలను తీసుకొని రావడం అందరికీ తెలిసిన విషయమే. ఈ క్రమములో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించి వారిపై జరిగే అన్నిరకాల అత్యాచారాలను నిరోధించడానికి, అత్యాచారాలు చేసిన వారిని శిక్షించడానికి రూపొందించబడిన చట్టముషెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచార నిరోధక చట్టం) 1989. భారత దేశ చరిత్రలో ఇదొక విప్లవాత్మక చట్టంగా మనం పరిగణించవచ్చు. నేరనిర్వచనంకు సంబంధించి వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకోవడమే గాక, ఈ చట్టం క్రింద అత్యాచారానికి గురైన బాధితులకు నష్టపరిహారం కల్పించడంలోను అత్యాచారంలో అతలాకుతలమైన బతుకులను తిరిగి నిలదొక్కుకోవడానికి కావలసిన పునరావాస సహాయ సదుపాయాలు కల్పించడంలోను అత్యాచారం జరిపిన పెత్తందారి కులాల నిందితుల నుండి బాదితులకు తక్షణ రక్షణ చర్యలను చేపట్టడంలోనూ చట్టంలో కల్పించిన సదుపాయాలలో హెచ్చుతగ్గుల కులవ్యవస్థలో బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఒక వినూత్న ఆలోచనావిధానం. ఈచట్టం 1989 సెప్టెంబర్ 11వ తారీఖున పార్లమెంట్‌చే ఆమోదించబడింది. 1990 జనవరి 30వ తారీఖు నుండి అమలులో కొచ్చింది. ఈ చట్టం ఆమోదించడిన నాటి నుండి ఈ ఇరవై ఏండ్ల ప్రస్తానంలో ఈ చట్టం అమలుకై తగిన రూల్స్ రావడానికి ఆరేండ్లు పడితే, ఇది ఎవరికొరకైతే నిర్ధేశించబడిందో వారు ఈ చట్టం గురించి ఇప్పడిప్పుడే తెలుసుకొంటున్నారు. ఈ చట్టం యొక్క ఇరవై ఏండ్ల ప్రస్తానంలో చట్టం ఉద్దేశించిన ఫలితాలు పొందడంలో భాదితులు ఎదుర్కొంటున్న అడ్డంకులు, చేదు అనుభావాలు అనేకం. మరొకవైపు అణచివేత కొనసాగించడంలో సాంప్రదాయ సంస్కృతి సాగిస్తున్న అత్యాచారాలను నిరొధించడానికి ప్రయత్నించడం, ఏం చేసినా చెల్లుబాటు చేసికోగల తమ పలుకుబడికి సవాలుగా నిలవడం సహించలేని అణచివేసే కులవార్గాలు ఈ చట్టాన్ని నిర్వీర్యంచేసి క్రమంగా కనుమరుగుచేయాలనే దురుద్దేశ ప్రయత్నాలలో ఆశ్చర్యపోవలసిన పరిస్థితి ఏమీ లేకపోయినప్పటికీ, ఈ చట్టం క్రింద నమోదైన కేసులలో న్యాయస్థానంలో నూటికి ఒక కేసులోనే శిక్షపడటం, మిగిలిన 99 కేసులలో నిందితులు ఏ శిక్షలేకుండా విడుదలకావడం, కోర్టుకు పోకమునుపే అనేకమైన కేసులను తప్పుడు కేసులుగా చూపించి కొట్టివేయడం, బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వెంటనే వారి ఫిర్యాదులను స్వీకరించి కేసు రిజిష్టరు చేయకుండా తీవ్ర జాప్యాన్ని చేయడం, అనేక కేసులలో బాధితులు, సాక్షులు నింధితులకు అనుకూలంగా లొంగిపోవడం, బాధితులపైన తప్పుడు కేసులు పెట్టి కౌంటర్ కేసులుగా ఉపయోగించి వారిని మానసిక వత్తిడికి గురిచేయడం, విచారణలో తీవ్రజాప్యం, చార్జ్‌షీట్ వేయడంలో తీవ్రజాప్య, ఉచిత న్యాయ సహాయం అందని దాక్షపండ్లుగా వుండడం కలవరపెట్టే విషయాలుగా వున్నాయి. దళితులపై ఈ చట్టం క్రింద నమోదయ్యే అత్యాచారాల కేసులు ప్రతి ఏటా పెరుగుతూ వుండడం దళితులలో ఈ చట్టం ద్వారా న్యాయాన్ని పొందాలనే పట్టుదలకు ఒక కారణం కావచ్చు కాని, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల పట్ల సభ్యసమాజపు అమానుషం మరియు అవమానకరమైన ప్రవర్తనను తెలుపుతున్నది.

ఈ చట్టాన్ని ఉపయోగించి పనిచేసే వివిధ ప్రజాసంఘాలు, దళిత న్యాయవాదులు, మానవ హక్కుల కార్యకర్తలు, సంస్థల యొక్క అనుభవాలు చూస్తే చట్టంలోని అనేక అవకాశాలను బాధితులకు వ్యతిరేకంగానూ, నిరుత్సాహపరిచే విధంగానూ అమలు చేస్తున్నారని తెలుస్తూ ఉంది.

1. చట్టంలోని సెక్షన్ (4) – ఈ చట్టం నిర్ధేశించిన ప్రకారం నిర్వహించవలసిన బాధ్యతను నిర్లక్ష్యంచేసిన షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల అధికారి అయితే 6 నెలల నుండి 1వ సం॥ వరకు శిక్షార్హుడమతాడు. అయితే ఎక్కడైనా తీవ్రమైన అత్యాచారం జరిగినప్పుడు అక్కడున్న షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలకు

(తరువాయి 12వ పేజీలో....)

# 20 సంవత్సరాల అత్యాచారాల నిరోధక చట్టం - అమలు విధానం

...- కె. ప్రసన్న

**భా**రతదేశంలోని ప్రతి వ్యక్తికి (పౌరులేకాక, దేశంలో నివసించే వారందరికి) జీవించే హక్కు, స్వేచ్ఛా, సమానత్వపు హక్కులను కల్పిస్తుంది భారత రాజ్యాంగం. కుల, మత, జాతి, వర్గ, లింగ, ప్రాంత బేధాలు లేకుండా పౌరులందరు సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం మరియు సమాన హక్కులు, అవకాశాలు పొంది గౌరవంగా జీవించడమే దీని ఉద్ధేశ్యము. ఈ హక్కులు అనేవి ఏవరు, ఏవరికి ఇచ్చేవికావు. మనిషి పుట్టుకలో రక్త, మాంసాలతో వచ్చినవి. అయితే నిచ్చన మెట్ల మను దర్మశాస్త్రంలో మనం చూసినట్లయితే, జాతి, కుల, వర్గ మరియు లింగబేధాలు కల్గి, కొన్ని బలమైన వర్గాలకు బలహీన వర్గాలు ఊడిగం చేయాలని ఒక్కాణిస్తుంది. ఉన్నత వర్గాలు, అణగారిన లేదా అంటరాని వర్గాలకు కొన్ని అసహ్యకరమైన మరియు అగౌరకరమైన పనులను కేటాయించి, వారి ఆత్మగౌరవాన్ని రోజు, రోజుకు అణచివేస్తూ, వారిని వ్యక్తులుగా కాక, బానిసలుగా గుర్తించేటువంటి పరిస్థితుల్లోనే పౌరుల మధ్య అంటరానితనం నిర్మూలన మరియు రాజ్యాంగంలోని సమానత్వాన్ని పెంపొందించాలనే అంశాలను ఆధారం చేసుకొని పౌరహక్కుల పరిరక్షణ చట్టం 1955 మరియు అంటరాని వర్గాలపై జరిగే అత్యాచారాలను నిరోధించి వారికి రక్షణ, న్యాయం మరియు పునరావాసం కల్పించి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలనే ఉద్ధేశ్యముతో షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం 1989ను చేయడం జరిగింది. ఈ చట్టాలు ఏమి చెబుతున్నాయి ? అంటరానితనం, దాని రూపాలను పాటించినా, బోధించినా మరియు ప్రోత్సహించినా ఆ వ్యక్తులకు శిక్ష మరియు జరిమాన విధించాలని చెబుతుంది. పౌరహక్కుల పరిరక్షణ. అంటరానివారైనా దళితులు, గిరిజనులపై దళిత, గిరిజనేతరులు దాడి, హత్య, అత్యాచారం, వేధింపులు, కుల దూషణలు, వారి భూములను అక్రమించుకున్నా, వారి భూములను ఉపయోగించుకొనుటకు నిరోధించినా, సాంఘిక బహిష్కరణ, సామూహిక దాడులు, సామూహిక అత్యాచారాలు మొదలైన నేరాలు చేసిన యెడల, ఆ నేరస్తులను శిక్షించి బాధితులకు ఆర్థిక వెసులుబాటును అనగా తక్షణ సహాయం, పునరావాసం మరియు నష్ట పరిహారం అందించి, వారికి న్యాయం చేయాలనేది షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం యొక్క ఉద్ధేశ్యము. ఇంకా ఈ చట్టం ఏమి చెబుతుందంటే, అత్యాచార కేసుల్లో డియస్‌పి విచారణ చేయాలి, వెంటనే నిందితులను ఆరెస్టు చేసి, కోర్టుముందు ప్రవేశపెట్టాలి, యమ్ఆర్ఓ, యస్ఐ, డియస్‌పి మొదలైనవారు సంఘటన స్థలాన్ని దర్శించి, నష్టాన్ని అంచనా వేసి, తక్షణ చర్యలు అనగా బాధితులకు 24 గంటల్లో పునరావాసం, తక్షణ సహాయం అందించాలి, డియస్‌పి విచారణ జరిపి 30 రోజుల్లో కోర్టుకు చార్జ్‌చీట్ దాఖలు చేయాలి, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్, ప్రత్యేక జడ్జి, ప్రత్యేక కోర్టులను నియమించాలి, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో చట్టం యొక్క అమలు పర్యవేక్షణకై విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి. బాధితులకు, సాక్షులకు ఆహారం, ప్రయాణ ఖర్చులు మరియు ఆరోజు భత్యాన్ని చెల్లించాలి, గ్రామ స్థాయిలో చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. మొదలైనవన్ని చట్టం యొక్క అమలుకై ఉన్నటువంటి విధి, విధానాలు.

అయితే చట్టం వచ్చి 20 సం॥లు నిబంధనలు వచ్చి 16 సం॥లు అయిన సందర్భంగా చట్టం యొక్క అమలు విధానం ఎలా ఉంది ? ఈ చట్టం ద్వారా ఎంత మంది బాధితులకు న్యాయం జరుగుతుందనేది మనం గమనిద్దాం. నిందితులను అరెస్టు చేయకుండా పోలీసులు, రాజకీయ నాయకులు వారికి కొమ్ముకాయడం, బాధితులపై కౌంటర్ కేసులు పెట్టడం, నిరక్షరాస్యులైన దళితులు ఇచ్చిన ఫిర్యాదును మార్చిరాసి, సరైన సెక్షన్ల క్రింద నమోదు చేయకపోవడం, తప్పుడు కేసులుగా చిత్రీకరించి, కేసును కొట్టివేయడం, త్వరిత విచారణ చేయకపోవడం, మహిళా బాధితులపై పోలీసుల వేధింపులు, తమ హక్కుల గురించి ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించడం మరియు వారిని హింసించడం, అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం శిక్షింపక, భారతీయ శిక్షాస్మృతి ద్వారా శిక్షించడం వలన బాధితులకు చట్టం ద్వారా అందవలసిన ఆర్థిక వెసులుబాటును వారికి చెందకుండా చేయడమే కాకుండా, నిందితులకు తక్కువ శిక్షలు పడేలా చూడటం, ముందస్తు బెయిల్‌ను చట్టానికి వ్యతిరేకంగా మంజూరు చేయడం వలన నిందితులకు రక్షణ కల్పించడం, కేసు విచారణ తమ పరిధిలో లేనందున యస్ఐ స్థాయి అధికారులు విచారణను పెండింగ్‌లో ఉంచడం, అత్యాచార కేసులు సుదీర్ఘకాలం కోర్టులకే పరిమితం కావడంతో బాధితులకు న్యాయం జరగకపోవడం, ఈ సుదీర్ఘకాలంలో సాక్షులు ప్రలోభాలకు గురికావడం, బాధితులు, సాక్షులు పోలీసుస్టేషన్, కోర్టుల చుట్టూ తిరగలేక విసుగుచెందటంతో కేసులు రాజీచేసుకోవడం వలన నిందితులు తప్పించుకోవడం, బాధితులకు, సాక్షులకు అందించవలసిన ప్రయాణ, భోజన ఖర్చులు మరియు దినసరి భత్యాన్ని అందించకపోవడం మొదలైనవన్నీ కూడా అత్యాచార నిరోధక చట్టం యొక్క అమలులో జరుగుతున్న లోపాలుగా సాక్షి-మానవ హక్కుల నిఘా ఫాలోఅప్ చేస్తున్న కేసుల ద్వారా గమనించడం జరిగింది.

దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలపై జరిగే అత్యాచారాల విషయంలో ఆంధ్రప్రదేశ్ 5వ స్థానంలో ఉంది. 2004 - 2008 జూన్ వరకు జరిగిన అత్యాచారాలను గమనించిన యెడల ఎస్సీలపై జరిగిన అత్యాచారాల్లో 4వ స్థానంలోనూ, ఎస్టీలపై జరిగిన అత్యాచారాలలో 3వ స్థానంలోను మన రాష్ట్రం ఉందనీ సిఐడి సేకరించిన లెక్కల ప్రకారం ధృవీకరించింది. అంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల అణచివేత ఎంత ఉందనేది దీని ద్వారా మనం గమనించవచ్చు.

*( తరువాయి 10వ పేజిలో....)*

(✍5వ పేజి తరువాయి భాగం...)
జరుపుతుంటేనే కేసులు పెరుగుతున్నాయా? లేదా అంతకుముందు చైతన్యం లేక పెట్టలేని కేసులు నేడు నమోదు చేస్తున్నారా? అన్నది పరిశీలించాలి. ఏది ఏమైనా ఈ 20 సంవత్సరాల కాలంలో ఈ చట్టం పెద్దగా దళితులపై సాగుతున్న అత్యాచారాలను నిరోధించబడ్డాయని చెప్పలేం. ఈచట్టాన్ని సులభంగా అమలుచేయడానికి వీలుగా సాంఘిక సంక్షేమ కార్యాలయంలో పి.సి.ఆర్. విభాగాలను ఏర్పాటుచేశారు. పోలీసు స్టేషన్స్, మండల రెవెన్యూ కార్యాలయాలలోను 1989 అత్యాచారాల నివారాణ చట్టం నిబంధనలను తెలియపరుస్తూ బోర్డులుపెట్టారు. అంటరానితనం వంటి దుష్టశక్తులపై ఈ చట్టం క్రింద సంక్షేమ శాఖ వర్క్‌షాపులను, అవగాహన శిబిరాలను ఏర్పాటుచేసినట్లు ప్రభుత్వం తన నివేదికలో చెప్పింది. కాని ఆచరణలో ఈ వర్క్ షాపు ద్వారా గాని, శిబిరాల ద్వారాగాని, దళితుల్లో పెద్దగా మార్పులేదు. ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడానికి అనేక పథకాలురూపొందించింది. శాసనసభ నియోజకవర్గ స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. ఆలిండియా రేడియో ద్వారా అంటరానితనంపై నిరంతర ప్రకటనలు వస్తున్నాయి. అయినప్పటికీ ఈ అత్యాచారాలుఎందుకు పెరుగుతున్నాయి? నేరాలకు సంబంధించిన మూలాలను పరిశీలించడకుండా, ఆ వైపు చర్యలు తీసుకోకుండా దళితులపై నేడు సాగుతున్న హింసను నిరోధించగలమా?

ముఖ్యంగా దళితుల ఉపాధి హామీకి ఆర్థికపరంగా గ్యారంటీ వుండాలి. అందుకు అనుగుణంగా నిర్బంధోచిత విద్య 20 సంవత్సరాల వయస్సు వరకు కొనసాగించాలి. 16.2%గా వున్న ఈ జనాభాకు కావాల్సిన నిధులను ప్రభుత్వమేవ్యయం చేయాలి. బడ్జెట్‌లో వీరికి కేటాయించిన నిధులుకాని, స్పెషల్ ఎకనామిక్ కాంపోనెంట్ నిధులు కాని వాస్తవంగా ఈ వర్గాలకే వ్యయం చేయగలిగితే ఈపాటికి  గణనీయమైన మార్పు వచ్చేది. కాని పాలకపక్షాలకు అలాంటి మార్పు రావడం సుతారమం ఇష్టంలేదు. ఓట్లుకొరకు ఈ పథకాలను ప్రకటించడం, చట్టాలు చేయడం తప్పా వాటిని ఆచరించాలన్న లక్ష్యశుద్ధి లోపించింది. దళితులలో 7%మాత్రమే పట్టణాల్లో వుంటున్నారు. 93 శాతం గ్రామాల్లోనే నివసిస్తున్నారు. గ్రామాల్లో నివసించేవారికి అక్షరాస్యత లేదు. ఈ జనాభాకు తమ రక్షణకు ఒక చట్టం వున్నట్లుకూడా తెలియని అమాయకులే ఎక్కువ. నేటికీ భూస్వాముల ఇళ్ళముందు పడిగాపులు చేస్తూ, వెట్టిచాకిరిలో నిమగ్నమై వుంటున్నారు. వారికిచ్చిన అసైన్డ్ బూములు భూస్వాముల ఆధీనంలో నే వున్నాయి. చివరకు మైక్రోఇరిగేషన్ లాంటి పథకాలు వచ్చినా పేరు దళితులుది భూజ్యం భూస్వాములది అన్నట్లుగా వుంది. పోస్టుకు తగిన విద్యార్హత లేదు అనే సాకుతో వేలాది ఉద్యోగాలను దశాబ్దాలు తరబడి ఖాళీగా వుంచుతున్నారు. ఉపాధి రహిత సమాజంలో బ్రతుకులీడుస్తున్న వీరు, బ్రతుకు దెరువు కొరకు భూస్వాముల, ధనికుల కుటుంబాలలో చాకిరి చేస్తుంటారు. ఆ సందర్భంగా వీరిపై అత్యాచారాలు, హింస లాంటివి జరుగుతున్నాయి. ఉపాధి పోతుందనే భయంతో తమపై ఎంత హింస సాగినా ఓర్పు వహిస్తున్నారు. ఎక్కడైనా, కొంతమంది యువకులు ముందుకు వచ్చి అలాంటి హింసను వ్యతిరేకిస్తే వారికే కాక వారి తల్లిదండ్రుల ఉపాధికి కూడా నష్టం కలిగించే విధంగా భూస్వాములు చర్యలు కొనసాగుతున్నాయి. 1989 ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టంపై కేసులు నమోదుచేయడం ఆ తర్వాత ఉపసంహరించుకోవడం, లేదా సాక్ష్యాలను బలంగా చెప్పించకపోవడం ఫలితంగా ఈ చట్టం క్రింద కేసు నమోదు అయినప్పటికీ న్యాయం జరుగుతుందన్న ఆశ సన్నగిల్లుతున్నది. ఎక్కడైనా కేసుపెట్టినప్పటికీ అది పరిష్కారం కావడానికి తీసుకునే సమయం ఎక్కువగా వుంటున్నది. కాలతీతం జరగడం వల్ల ఆ కేసు పరిష్కారమైనా అంత ప్రాధాన్యత సంతరించుకోవడం లేదు. 16 సంవత్సరాల క్రితం గుంటూరు జిల్లా చుండూరులో జరిగిన నరమేధంలో 16మంది దళితులు హత్యకు గురయ్యారు. నేటికి ఆ కేసు అప్పలతో కొనసాగుతూనే వుంది. దాదాపు ఒక తరం గడిచిపోతుంది. ప్రత్యేక కోర్టులను పెట్టి పరిష్కరించడానికి పూనుకున్నప్పటికీ సత్వర పరిష్కారం లభించడం లేదు. నేటి పరిస్థితుల్లో ఉద్యోగులను కూడా వెట్టిచాకిరికి ఉపయోగించుకునే ఘటనలు అనేకం మనం చూస్తున్నాం. ఏ తరగతి ఉద్యోగులు, దళిత ఉద్యోగులను ఇండ్లల్లో పనులుచేయడానికి అనధికారికంగా వినియోగించుకుంటున్నారు. పోలీసు వ్యవస్థ నేడు కొనసాగుతున్న ఆర్డర్లీ వ్యవస్థ దీనికి మంచి ఉదాహరణ. చట్టాలు ఏం చేస్తున్నట్లు, ఈ వెట్టి చాకిరి అంతరహస్యంగా జరుగుతున్నది కాదు. వీరిపై సాగుతున్న దౌర్జన్యాలు, అత్యాచారాలు, హింస కూడా బహిరంగమే. ప్రభుత్వ చిత్తశుద్ధి లోపం వలననే చట్టాలు అమలుకావడంలేదు. చట్టాల అమలు సమీక్షించడానికి దళితులతో అఖిల పక్ష కమిటీని వేసి నిరంతరం సమీక్షలు జరపాలి. దీనికి మండల అధికారి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, మండల రెవెన్యూఅధికారులతో ఒక కమిటీని వేయాలి. వీరికి వచ్చిన ఫిర్యాదులపై జవాబుదారీ తనం వుండాలి. ప్రతి జిల్లాకేంద్రంలో జిల్లాకలెక్టర్, ఎస్.పి. జిల్లా పరిషత్ చైర్మన్ దళిత శాసనసభ్యులతో ఒక కమిటీని వేయాలి. ఈ కమిటీ జిల్లాలో వస్తున్న అట్రాసిటీ కేసులపై నెలకొకసారి సమీక్షలు జరపాలి. వారి సమీక్షలకు చట్టబద్ధత కల్పించాలి. రాష్ట్ర స్థాయిలో సంక్షేమ శాఖామాత్యులు మరియు దళిత శాసనసభ్యులు మరియు రాష్ట్ర డిజిపి గార్లతో ప్రతినెలా సమావేశాలు జరపాలి. అందులో అట్రాసిటీ కేసుల పరిష్కారాలకు తీసుకోవాల్సిన చర్యలను సూచించాలి. అవసరాన్నిబట్టి సంఘటన జరిగిన ప్రదేశానికి ఈ కమిటీలు వెళ్ళి స్వయంగా పరిశీలించి రావాలి.

గత 20 సంవత్సరాలుఅమలుల్లో వున్న అట్రాసిటీ చట్టం దళితులకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందుతున్నదనేది సుస్పష్టం. పూర్తి ఆస్తిహక్కు కోల్పోయిన వర్గాలకు తిరిగి ఆస్తి హక్కు కల్పించబడితేనే ఈ హింస నుండి దూరంకాగలుగుతారు. అంతేకాక విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలి, అందరికీ గూడు ఏర్పాటుచేయాలి. స్వంత కాళ్ళపైనిలబడేవిధంగా వారిని తయారుచేయాలి. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్, షెడ్యూల్డ్‌కులాలు, షెడ్యూల్డ్ తెగల సూచనలను పూర్తిగా పాటించాలి. ఇందుకు భిన్నంగా వున్న వారిపై తర తమ బేధంలేకుండా చట్టబద్ధ శిక్ష అమలుజరపాలి. కాలనీల నిర్మాణంపేరుతో సమాజానికి దూరంగా వీరికి గృహాలను నిర్మించడకుండా గ్రామంలో అందరితో కలిసి వుండే విధంగా గృహనిర్మాణాలు చేపట్టాలి.

(✍ 8వ పేజి తరువాయి భాగం...)

రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డు కులాల మరియు తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీలపై
1989 నుండి 2008వ సంవత్సరం ఫిబ్రవరి వరకు జరిగిన అత్యాచారాల వివరాలు

| సంవత్సరం | హత్య | అత్యాచారం | అపకారం హర్ట్ | వేధింపులు దహనాలు | ఐపిసిలోని ఇతర నేరాలు | ఎస్సీ, ఎస్టీ చట్టం | పిసిఆర్ చట్టం | ఎస్సీలు | | ఎస్టీలు | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | స్త్రీలు | పురుషులు | స్త్రీలు | పురుషులు | |
| 1989-2000 | 32 | 73 | 275 | 14 | 385 | 834 | - | 367 | 990 | 97 | 159 | 3226 |
| 2001 | 27 | 99 | 324 | 352 | 623 | 965 | - | 467 | 1251 | 113 | 189 | 4410 |
| 2002 | 84 | 110 | 306 | 435 | 638 | 1075 | 342 | 574 | 1668 | 106 | 159 | 5447 |
| 2003 | 34 | 102 | 400 | 25 | 796 | 1266 | 199 | 685 | 1487 | 136 | 316 | 5448 |
| 2004 | 40 | 109 | 422 | 16 | 812 | 805 | 32 | 622 | 1316 | 113 | 153 | 4440 |
| 2005 | 43 | 102 | 394 | 9 | 910 | 1025 | 76 | 694 | 1438 | 150 | 201 | 5042 |
| 2006 | 49 | 126 | 642 | 730 | 1351 | 1192 | 108 | 886 | 2026 | 229 | 339 | 7674 |
| 2007 | 50 | 141 | 606 | 20 | 1453 | 1133 | 78 | - | - | - | - | 3481 |
| 2008 | 23 | 59 | 306 | 5 | 734 | 547 | 50 | - | - | - | - | 1724 |
| మొత్తం | 334 | 921 | 3675 | 1606 | 7702 | 8842 | 885 | 4295 | 10176 | 944 | 1516 | 40892 |

పిసిఆర్ సెల్ మరియు 15-09-08 నాటి వార్త దినపత్రిక సౌజన్యంతో

పై పట్టికను గమనించిన యెడల దళిత, గిరిజనులపై అత్యాచారాలు నానాటికి పెరుగుతున్నాయనేది వాస్తవంగా మనకు విధితమవుతుంది. అలాగే పెండింగ్ కేసులు, క్రొత్తగా నమోదైన కేసులు, తీర్పు ఇచ్చిన కేసులు మరియు వాటిలో శిక్షల శాతాన్ని 2004 నుండి 2008 జులై వరకు పరిస్థితి ఎలా ఉందనేది మనం గమనిద్దాం.

| సం॥ | గతంలోని కేసులు | రిజిష్టరైన కేసులు | మొత్తం కేసులు | తీర్పు ఇచ్చిన కేసులు | శిక్షల శాతం |
|---|---|---|---|---|---|
| 2004 | 2449 | 1160 | 3609 | 663 | 6 |
| 2005 | 3354 | 1256 | 4610 | 1197 | 7 |
| 2006 | 2382 | 1494 | 3876 | 756 | 10 |
| 2007 | 2474 | 1326 | 3800 | 1793 | 8.15 |
| 2008 జులైవరకు | 2355 | 0741 | 3096 | 226 | 9.8 |
| **మొత్తం** | **13014** | **5977** | **18991** | **4635** | **40.95** |

*( 19.10-09 నాటి సూర్య దిన పత్రిక సౌజన్యంతో)*

పై పట్టికలో చూస్తే, పెండింగ్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయనీ అలాగే కోర్టు స్థాయిలో చాలా తక్కువ శాతం శిక్షలు పడుతున్నాయనే ఎక్కువ కేసులలో నిందితులకు శిక్షలు విధించకుండా కేసులు కొట్టివేస్తున్నారనేది మనకు స్పష్టమవుతుంది.

తరువాత 2004-2009 వరకు అత్యాచార కేసులలో తప్పుడు కేసులుగా చూపినవి మరియు వాటిలో శిక్షలుపడిన కేసులను శాతంలో చూసిన యెడల

| సంవత్సరం | తప్పుడు కేసులు | శిక్షలు పడిన కేసులు |
|---|---|---|
| 2004 | 25.72 | - |
| 2005 | 26 | 21 |
| 2006 | 24.57 | 13.30 |
| 2007 | 40.61 | 24.95 |
| 2008 | - | 38.23 |
| 2009 | - | 20 |
| **మొత్తం** | **116.9** | **117.48** |

*( 13.08.08 ఆంధ్రజ్యోతి దినపత్రిక సౌజన్యంతో)*

పై పట్టికలోని కేసుల వివరాలు గమనిస్తే, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో చాలా వరకు కేసులను తప్పుడు కేసులుగా చిత్రీకరించి కొట్టివేయడం జరుగుతుందని అర్థమవుతుంది.

అలాగే అత్యాచారాల కేసుల్లో నిందితులపై కేసు నమోదు చేసే సమయంలో వారికులాన్ని తిలిపే విషయంలో బాధితులు విఫలమైనప్పటికీ పోలీసులు కేసులు విచారించవచ్చని జస్టిస్. అరిజిత్‌పసాయత్, ముకుందమ్ శర్మ మరియు హెచ్.ఎల్. దత్తుతో కూడిన ధర్మాసనం తెలిపింది. నిందితుల కులం పేరును పేర్కొనడంలో బాధితులు విఫలమైనందుకు కేసును కొట్టేయాలంటూ బాంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అంటే ఈ జడ్జిమెంట్ ఆధారంగా బాధితుల, నిందితుల కులం తెలియకపోయినా, ఆ కేసులపట్ల వెంటనే అధికారులు స్పందించాలనేది స్పష్ట మతుంది. అయితే, ఇది ఎంత వరకు అమలువుతుందనేది మనం పరిశీలించాలి. కులం పేరు తెలియనందువలన తప్పుడు కేసులుగా చిత్రీకరించి, బాధితులను ఇంకా బాధపెట్టడం జరుగుతుంది.

అలాగే రాష్ట్రవ్యాప్తంగా దళితులపై జరిగిన సామూహిక దాడులను మనం గమనిస్తే....

● ప్రకాశం జిల్లా కారంచేడు గ్రామంలో అగ్రవర్ణాలు దళితులకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని ప్రశ్నించినందుకు మరియు అగ్రవర్ణాలకు, దళితులకు వేరువేరుగా నీళ్ళట్యాంకులు ఉండేవి. అయితే 16-07-1985న సాయంత్రం కమ్మకులానికి చెందిన శ్రీనివాసరావు దళితులు వాడే నీళ్ళ ట్యాంక్ దగ్గర గేదెకు కుడితిపెట్టి, అక్కడే దానిని కడుగుచుండగా మెట్ల మీద నుండి ఆనీరు ట్యాంకులోనికి రావడం గమనించిన మాదిగ కులానికి చెందిన వికలాంగుడైన కత్తి చంద్రయ్య మరియు మున్నంగి సువార్తమ్మ, శ్రీనివాసరావును ప్రశ్నించినందుకు వారిని శ్రీనివాసరావు మరియు రాయినీడు ప్రసాద్ కలిసి వారిని గేదెను కట్టేసేతాడుతో కొట్టారు. ఆ తాడును లాక్కున్ని సువార్తమ్మ శ్రీనివాసరావును కొట్టడంతో అదేరోజు రాత్రి 20 మంది యువకులతో కలసి సువార్తమ్మ ఇంటిమీదకు వెళ్ళి దాడి చేశారు. తరువాత ది.17-07-95న ఉదయం సువార్తమ్మ మామ అయిన అంకయ్యను బంధించి, మూకుమ్మడిగా అగ్రవర్ణాలవారు దళిత వాడను చుట్టిముట్టి గొడ్డళ్ళతో, బరిసెలతో వారిపై దాడిచేశారు. తప్పించుకోవడానికి ప్రయత్నించిన అంకయ్యను కట్టేసి కొట్టి, గాయపరిచారు. ప్రాణాలు

దక్కించుకోవడానికి పొలాలవైపు పారి పోయిన వారిని వెంటాడి మరీ దాడి చేశారు. ఈ సంఘటనలో ఎంతోమంది దళిత మహిళల బట్టలు చింపి, వారిపై అత్యాచారాలు చేసి, వారిని అవమానపరిచి తమ కులాధిపత్యాన్ని నిరూపించుకున్నారు.

● గుంటూరు జిల్లా నీరుకొండ గ్రామంలో జూలై నెల 1987వ సంవత్సరంలో దళితులుపెళ్ళి ఊరేగింపు చేస్తుండగా, అగ్ర వర్ణాలవారు ఆ ఊరేగింపుని ఆపి, దళిత వాడలో మాత్రమే మీ ఊరేగింపు చేసుకోవాలని ఆదేశించారు. దీని గురించి ఇరువర్గాల మధ్య ఒక ఒప్పందం జరిగినప్పటికీ అది కొనసాగలేదు. కారంచేడు సంఘటన జరిగి, రెండు సంవత్సరాలు ముగియక ముందే దళితులపై తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానికి వారిపై గొడ్డళ్ళు, కొడవళ్ళు మరియు కర్రలతో వందలమంది అగ్రవర్ణయువకులు 14 జూలై 1987న దాడి చేశారు. ఒక యాదవ మరియు నలుగురు మాలలు చంపబడ్డారు. మాలలందరూ నీరుకొండ నుండి మంగళగిరికి వలస వెళ్ళి జీవించారు. ఈ విధంగా దళితులపై అగ్రవర్ణాల దాడుల చరిత్రలో నిరుకొండ ఒక ఘట్టంగా నిలిచిపోయింది.

● అదే గుంటూరు జిల్లా, గుంటూరు రూరల్ మండలం, తుర్కపాలెం గ్రామంలో ప్రభుత్వ భూములతో ఆవాసాలు (గుడిసెలు) వేసుకుని నివసిస్తున్న 85 కుటుంబాలకు చెందిన దళితులపై రెండుకులాలకు చెందిన అగ్రవర్ణ భూస్వాములు దాడిచేశారు. 11 మంది గాయాల పాలయ్యారు మరియు 18 మంది మహిళలు వేధించబడ్డారు. అయితే, ఆ గుడిసెలు వేసుకునే సమయంలో కూడా భూస్వాములు వీరిపై దాడి చేశారు.

● గుంటూరు జిల్లా చుండూరులో దళితులపై జరిగిన సామూహిక దాడులు అందులో 8మంది దళితులను ముక్కలుగా నరికి, గొనెసంచిలో వేసి, వాటిని తుంగభద్ర నదిలో పడవేసిన దుర్ఘటన.

● తూర్పుగోదావరి జిల్లా, వాకపల్లి గ్రామం 2007 సంవత్సరం, ఆగష్టు 20వ తారీఖున సోమవారం ఉదయం 6 గం॥ల సమయంలో పోలీసు (ప్రత్యేక విభాగం) వారు టెర్రరిస్ట్ చర్యలను నిరోదించడానికిగాను కూంబింగ్ నెపంతో గ్రామంలో ప్రవేశించి, గృహాలలో ఉన్న స్త్రీలపై అత్యాచారాలు చేశారు. అంతేకాక, కొంత మంది మహిళలను పొలాలవైపు పరుగెత్తించి, మరీ వారిపై అత్యాచారం చేశారు.

● ప్రకాశం జిల్లా తిమ్మ సముద్రం అనే గ్రామంలో 1983వ సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ/ఎస్టీ/బిసీ/మైనారిటీలకు చెందిన 11 కులాలు అక్కడ ఉన్న ప్రభుత్వపోరంబోకు భూమి 29 ఎకరాలు భూమిని, గొరంట్ల వెంకన్న ట్రస్టు భూములు 350 ఎకరాలు, దేవాలయ భూమి 100 ఎకరాలు పంచాలనే డిమాండ్‌తో భూపోరాట ఉద్యమం చేశారు. ఈ క్రమంలో జివి ట్రస్టు ద్వారా 1000 ఎకరాల భూమి లీజ్‌కు సాధించుకున్నారు. అప్పటి మార్టూరు ఎమ్మెల్యే, అతని అనుచరులు ఆ భూములను ఇవ్వకూడదని ధర్నాలు, పికెటింగ్ నిర్వహించారు. ఈలీజ్ భూమిలో 80 ఎకరాలలో పంటవేసి, పంటకోసే సమయంలో దళితులపై దాడి జరిగే అవకాశం ఉందని తెలిసి, రక్షణ కల్పించమని అడిగిన దళితులకు రక్షణ ఇవ్వకపోగా, పోలీసులు అగ్రవర్ణాలకు సహకరించారు. ది 17/01/1971న ఎమ్మెల్యే దళితులు వేసిన పంటను కోయించడానికి మనుష్యులను పిలిపించగా, తమ నాయకులకు విషయం తెలియపర్చడానికి స్థానిక దళిత లీడర్లు వెళ్ళగా దళిత వాడపై అగ్రవర్ణాలు దాడిచేసి, బాంబులు వేశారు. దళితులు పారిపోయి సంతరావూరు గ్రామం చర్చిలో దాదాపు 1000 మంది 110 రోజులు తలదాచుకున్నారు.

● తూర్పుగోదావరి జిల్లా, పొట్టిలంక గ్రామంలో 2008 జూన్ 21వ తేదీన స్థానికంగా ఉన్న అగ్రవర్ణాలకు చెందిన హోటల్‌లో టిఫిన్ చేయడానికి వెళ్ళిన దళితునికి టిఫిన్ ఇవ్వకపోగా, అతనిని బయటకు వెళ్ళిపొమ్మని గెంటివేశారు. తనపట్ల జరిగిన వివక్షతను ప్రశ్నించినందుకు ఒంటరిగా అతను ఇంట్లో ఉన్న సమయంలో 30 మంది అగ్రవర్ణాలవారు అతనిపై దాడిచేసి, తీవ్రంగా గాయపరిచి, పంచాయితీ కార్యాలయం వద్ద పడేశారు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేసినప్పటికీ, ఫలితం లేదు. అదే రోజు రాత్రి దళితవాడపై అగ్రవర్ణాలు రాళ్ళతో, కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో వీరపండు అనే దళిత యువకుడు మృతిచెందగా, ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి.

ఈ విధంగా శ్రమించి తగిన వేతనాలు పొందక, వాటిని ఇవ్వమని అడినందుకు, వారికి సంబంధించిన వనరులను నిరుపయోగం చేసినప్పుడు ప్రశ్నించినందుకు, దళితుల వివాహ ఊరేగింపులు అగ్రవర్ణాల ప్రాంతాలలోకి వెళ్ళినందుకు, ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నందుకు, వారి హక్కుల గురించి ప్రశ్నించినప్పుడు ప్రభుత్వాధికారులే తమ బాధ్యతలలో భాగంగా దళితులపై అత్యాచారాలు, భూమి సాగుచేసుకున్నందుకు, హోటల్‌లో వివక్షత, ఈ విధంగా దళితులపై దాడిచేయడానికి కాదేదీ అనర్హం అన్న చందంగా దేశవ్యాప్తంగాను, రాష్ట్రవ్యాప్తంగాను, దాడులు చేస్తున్నారు. అగ్రవర్ణాలు తమ పెత్తందారీ తనాన్ని ఎక్కడ కోల్పోతామో అనే భయంవారిని వెంటాడుతుంది. అంతేకాక ప్రభుత్వాధికారులు, పోలీసులు కూడా వారికి వెన్నుకాయడం దురదృష్టకరం. ఈ పరిస్థితులు ఇలా ఉంటే, చట్టం తనపని తాను చేసుకుపోతుందనడానికి ఉదాహరణలే పై తెలిపిన సంఘటనలు. చట్టం చేయకముందు కొన్ని, చేసిన తరువాత మరెన్నో సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరిగాయి, జరుగుతున్నాయి. అయినప్పటికీ దళితులకు న్యాయం నేతిబీరకాయలోని నేతి చందంగానే ఉంది. ఈ చట్టంలో ఉన్న ఎన్నో నిబంధనలను వక్రీకరించి, నిందితులకు అసరాగా నిలుస్తున్నారు అధికారులు.

అసలు చట్టం యొక్క ఉద్దేశం మనం గమనించినట్లయితే ఈ చట్టం పేరులోనే దాని ఉద్దేశం మనకు అర్థమవుతుంది. షెడ్యూల్డు కులాలు మరియు తెగల అత్యాచారాల నిరోధక చట్టం. అంటే అత్యాచారం జరిగిన తరువాతదానికి పరిష్కారం వెతకడం ఒకటేకాదు. అసలు ఈ అత్యాచారాలనేవి జరుగకుండా నిరోధక చర్యలు చేపట్టానేదే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని మనం గ్రహించవచ్చు. అంటే నిందితులలో పశ్చాత్తాపం, పరివర్తన

తీసుకురావడం అని దీని అర్థం. ఏవిధంగా దీనిని చేయాలి ? అంటే షెడ్యూల్డు కులాలు మరియు తెగల (అత్యాచారాల నిరోధక) నిబంధనలలోనే దీనికి పరిష్కారం ఉంది. గ్రామస్థాయి నుండి అగ్రవర్ణాలకు అనగా అత్యాచారాలకు పాల్పడేవారికి చట్టంపట్ల అవగాహన కల్పించి, వారిని ఈ చర్యల నుండి నిరోధించాలి. అంతేకాకుండా అత్యాచారాలు జరగడానికి ఆస్కారమున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ తగిన ముందస్తు చర్యలను చేపట్టడడమేకాక, అనుమానితులైన వ్యక్తులను అరెస్టు చేసి, వారిని తమ అధీనంలో ఉంచుకొని, దళితులకు రక్షణ కల్పించాలనేది నిబంధనలు తెలుపుతున్నాయి. అయితే ప్రభుత్వాధికారులు ఏమి చేస్తున్నారు ? దేశ జనాభాలో 78% అగ్రవర్ణాలకు చెందినవారుకాగా, 16% దళితులు మరియు 6% గిరిజనులు ఉన్నారు. ప్రభుత్వాధికారులు కూడా 78% ఉన్న అగ్రవర్ణాలకు చట్టంపైన అవగాహన కల్పించకపోగా, 16% మరియు 6% ఉన్న దళిత, గిరిజనులకు ఈ చట్టంపై అవగాహన కల్పిస్తున్నారు. అంటే బాధింపబడేవారికే చట్టం గురించి తెలియపరచడం వలన వారు మాత్రమే తెలుసుకుంటే అత్యాచారాలను నిరోధించడం ఏ విధంగా సాధ్యం ? 78% ప్రజలకు ప్రాధాన్యంగా ఈ చట్టం గురించి తెలియపరచాలి. అంతేకాక అమలుపరిచే అధికారులో 90% అగ్రవర్ణాల నుండే ఉండడంతో తమ వర్గానికి చెందిన వారిన కాపాడడానికి బాధితులపైనే కౌంటర్ కేసులు పెట్టడం, తప్పుడు కేసులుగా మార్చి కొట్టివేయడం వలన చట్టాన్ని నీరుకార్చడం జరుగుతుంది. ఇన్ని అవలక్షణాల మధ్య కొట్టిమిట్టాడుతున్న ఈ చట్టం యొక్క అమలు తీరు 20 సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.

అందుకే ఇక ముందైన అధికారులు, దళితులు, దళితనాయకులు, పాలకులు మరియు న్యాయ వ్యవస్థ ఆలోచించాలి. ఈ చట్టం రూపొందించిన సంకల్పం సామాజిక సమానత్వం, అస్పృశ్యత నివారణ అనే అంశాలు గొప్పవే అయినప్పటికీ అమలులో జరిగే లోపాల వలన చట్టం యొక్క ప్రభావం తగ్గిపోతుంది. ఒకవైపు చట్టాన్ని తొలగించాలనే దురుద్దేశాలు, మరోవైపుచట్టంలో కొన్ని సవరణలు చేసి, ఇంకా పటిష్ఠంగా అమలు పరచాలనే సంకల్పాల మధ్య షెడ్యూల్డు కులాల మరియు తెగల అత్యాచారాల నిరోధక చట్టం 20 వసంతాలను పూర్తి చేసుకుంది. అయితే ఈ చట్టాన్ని ఉపయోగించుకోవడం దళితులు, గిరిజనుల వంతైతే దానిని సక్రమంగా, న్యాయంగా మరియు పటిష్ఠంగా అమలుపరచవలసిన బాధ్యత సంబంధిత అధికారులు, నాయకులు మరియు న్యాయవ్యవస్థపైన ఉంది. అందుకే ఈ చట్టం యొక్క పటిష్ఠ అమలుకు వారు ఎంతగా కృషి చేస్తారనేది వారి విజ్ఞతకే వదిలేస్తూ సరైన అమలుకు కృషి చేస్తారని ఆశిద్దాం.

(✍ 7వ పేజి తరువాయి భాగం...)

చెందని అధికారులను బదిలీ చేసి ఆస్థానంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అధికారులను నియమించడం ద్వారా అధికారుల నిర్లక్ష్యతను కొనసాగిస్తూ, సెక్షన్ 4 నుండి రక్షణ కలిపిస్తున్నారు.

2. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) నిబంధన 1995 ప్రకారం ఈ చట్టం క్రింద నమోదైన కేసులో నేరం జరిగిన 30 రోజులలో విచారణను పూర్తిచేసి నివేదికపై అధికారులకు అందచేయాలి. కాని సాక్షి మానవ హక్కుల నిఘా తరపున వేసిన ప్రజా వాజ్యంలో డిజిపి, ఆంధ్రప్రదేశ్ వారు 2007 నాటికి 14452 కేసులలో 30 రోజుల కంటే మించి జాప్యం జరిగిన కేసులు వున్నాయని తెలిపినారు. సగటు ప్రతిజిల్లాలో 70% కేసులు 30 రోజులో విచారణకు నోచుకోకుండా పెండింగులో వుంటున్నాయి. ఇందుకు కారణాలు పూర్తిగా అధికారులు జవాబు చెప్పవలసినవే కాని బాధితుల కారణం ఏ ఒక్కకేసులోనూ లేదంటే అతిశయోక్తికాదు.

చట్టం సక్రమంగా అమలు కావడానికి, బాధితులకు చట్టం సత్వర న్యాయం అందడానికి, నోడల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్లు, స్పెషల్ కోర్టులు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమీటీల నియామకాలు, ఈ కమిటీలు ప్రతి 3 నెలలో కనీసం ఒక సమీక్షా సమావేశం నిర్వహించడాలు, ఇలా అనేక అవకాశాలను, సదుపాయాలను ఈ చట్టంలోను, నింబధనలలోను పొందుపరచబడింది. మరి ఇన్ని నిర్మాణాలు, నియామకాలు ఏమైనట్లు, 20 ఏండ్లుగా ఈ చట్టం సక్రమ అమలుకు చిత్తశుద్ధిగా చేసిన ప్రయత్నమెంత ? ఈ చట్టం అమలుకు కేటాయించిన నిధులెంత ? ఖర్చైన నిధులెన్ని ? 100కి 99 కేసులు వీగిపోవడానికి కారణం ఎవరు ? రక్షణ కోసం, న్యాయం కోసం పోలీసు స్టేషన్‌కు వెళ్ళిన బాధితులపైనే తప్పుడు కేసు బనాయించి వారిని మరింత నిస్పృహకు గురిచేయడానికి బాధ్యులెవరు ? చట్టప్రకారం 30 రోజులలో కేసు విచారణ పూర్తిచేసి అన్నిచర్యలు తీసికోవలసిన అధికారి నెలలూ సంవత్సరాలూ జాప్యం చేస్తుంటే దానికీ జవాబుదారి ఎవరు ? నిందితులపై వెంటనే చర్యలు తీసుకోకుండా, విచారణ ముగించకుండా జాప్యం చేయడం వలన భాదితులపై ఒత్తిడిపెంచి కేసును వెనక్కు తీసికొనేటట్టు చేయడం లేక రాజీపడేటట్లు చేయడానికి కావలసినంత అవకాశాన్ని నిందితులకు కల్పిస్తున్న ఈ పరిస్థితిని సమీక్షించేదెవరు ? చక్కదిద్దే దెవరు ?

కులసామాజిక చట్రంలో నిరంతరంగా నలిగిపోతున్న షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు ఒక మహత్తర అవకాశంగా అందివచ్చిన ఈ చట్టాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అన్ని దళిత సంఘాలపైనా వుంది. దీన్ని బలోపేతంగా మలచుకోవడానికి చట్టం యొక్క ఈ 20 సంుల సుదీర్ఘ అనుభవాలను అన్ని స్థాయిల్లోనూ సమీక్షించుకోవాలి. సవరణ చేసుకోవాలి. అమలులో జవాబుదారీతనం తీసుకొనిరావాలి. ఇందుకు దేశవ్యాప్తంగా ప్రయత్నాలు జరుగుతుండటం అభినందించతగ్గ విషయం. జరుగుతున్న పరిణామాలను, మారుతున్న పరిస్థితులను సభ్యసమాజం కూడా సమీక్షించుకొంటుందనీ, చట్టం యొక్క సక్రమ అమలుకు దోహదపడుతుందని, తన సభ్యతను పెంచుకొంటుందని ఆశిద్దాం...

# దళితులపై జరిగిన అత్యాచార నేరాలు : జూన్-జులై 2009

| వ. నెం. | స్థలము | అత్యాచార స్వభావం | తేదీ/సంఘటన వివరాలు |
|---|---|---|---|
| 1. | నల్గొండ | కుల బహిష్కరణ | 01.06.09 భిక్కనూరుకు చెందిన బండి నాగులును మంత్రాలు చెస్తున్నాడనే నేపథ్యంలో అతనిని కులం నుండి బహిష్కరించారు. |
| 2. | అనంతపురం | గిరిజన మైనర్ బాలికపై అత్యాచారం, హత్య | 05.06.09 పామిడి (మం) పాళ్ళతండాలో మానస (16)పై తన కోరిక తీర్చలేదని అత్యాచారం చేసి కిరోసిన్ పోసి నిప్పంటించి హత్య చేసిన శంకర్ నాయక్. |
| 3. | పశ్చిమగోదావరి | దళితుల బహిష్కరణ | 05.06.09 ఆక్తివీడు మండలం కోళ్ళ పరు గ్రామంలో వంద దళిత కుటుంబాలను వెలివేసిన అగ్రవర్ణాలు. |
| 4. | అనంతపురం | కులదూషణ, దాడి | 10.06.09 పెరుగొండ (మం) బండ్లపల్లి గ్రామానికి చెందిన హరిజన రామాంజనమ్మతో పాటు ఆమె కుటుంబ సభ్యులను కులంపేరుతో దూషించి దాడిచేసిన నిందితులు నరేష్, కురబరామాంజీ, లక్ష్మీ నారాయణ, నర్సరెడ్డి, నరసింహారెడ్డిలకు రెండు సం॥లు జైలు శిక్ష జరిమానా విధించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి. |
| 5. | మెదక్ | బణామతి నెపంతో దాడి | 11.06.09 నారాయణ్ ఖేడ్, సత్తెగామ గ్రామానికి చెందిన మన్నెరాజు అనారోగ్యంతో బాధపడుతూ తన అనారోగ్యానికి శివకుమార్ (15) అతని తాత బాణామతి చేయడమే కారణమని వారిపై దాడి చేసి, తీవ్ర గాయాలకు గురి చేశాడు. |
| 6. | హైదరాబాద్ | బాలిక హత్య | 14.06.09 ఆనంద్ నగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్, ఆనంత్ లక్ష్మీల కుమార్తె కళ్యాణి తండ్రి రూ॥ 50.00 అప్పు ఇవ్వలేదని కారణంతో నాగేష్ (38) నిద్రిస్తున్న కళ్యాణిని బండరాయితో మోది హత్య చేశాడు. |
| 7. | రంగారెడ్డి | మహిళ హత్య | 14.06.09 తాండూరు పట్టణంలోని మణికొనగర్‌కు చెందిన రాములమ్మ వెంకటయ్యల కుమార్తె అనిత (24)పై అత్యాచారం చేసి, ఛాతిపై రాళ్ళతో కొట్టి, కొంగుతో గొంతుకు ఉరివేసి చంపిన అగంతకులు. |
| 8. | అదిలాబాద్ | గిరిజన్ యువతిపై అత్యాచారం, హత్య | 16.06.09 ఉట్నూరు మండల కేంద్రం కొత్తగూడెం బావిలో సిర్పూరు మండలం నెట్నూరుగ్రామానికి చెందిన కౌసల్యబాయి (19) సిడాం అమ్మిబాయి (సంధ్యారాణి) (20)లపై అత్యాచారం హత్య చేసి, బావిలోపడేసిన శవాలను కనుగొన్నారు. |
| 9. | రంగారెడ్డి | దళితుల ఆలయ ప్రవేశం నిరోధించడం | 16.06.09 గుర్రంగూడ గ్రామంలో దళితులకు దేవాలయ ప్రవేశం లేదంటూ అగ్రవర్ణాల వారు ఆగ్రామంలో ఉన్న అంజనేయస్వామి దేవాలయానికి రావద్దని ఆంక్షలు విధించి, అవమానిస్తున్నారు. దళితులు అగ్రవర్ణాలను కాదంటే వారికి ఉన్న రాజకీయ, ఆర్థిక బలాలతో వారిని ఏమి చేస్తారోనని భయంతో గడుపుతున్నారు. |
| 10. | నల్గొండ | మైనర్‌బాలికపై అత్యాచారం, హత్య | 17.06.09 చిట్యాల మండలం, రాపూరికి చెందిన శ్రీనయ్య, రాధమ్మల కుమార్తె శ్రీవాణి (9)పై అత్యాచారం చేసి, హత్య చేశారు. |
| 11. | వరంగల్ | మంత్రాలనెపంతో దాడి | 18.06.09 భూపాలపల్లి మండలం, పంబాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో మంత్రాల నెపంతో సమ్మయ్య అనే వ్యక్తిపై దాడి చేసిన మల్లేష్ అతని కుటుంబ సభ్యులు. |
| 12. | పశ్చిమగోదావరి | మైనర్ బాలికపై వేధింపులు | 19.06.09 యలవాల గ్రామంలో రిటైర్డ్ ఉద్యోగి బాబురావు తన నివాసంలో అద్దెకున్న ఉపాధ్యాయురాలు మంజుల వద్ద పనిచేస్తున్న బాలిక (14)ను లొంగదీసుకుని గర్భవతిని చేశాడు. |
| 13. | తూర్పుగోదావరి | మైనర్‌బాలికపై అత్యాచారం | 19.06.09 ఏలేశ్వరం మండలం పెద్దనొపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఇంటి వద్ద ఆరుబయట నిద్రిస్తున్న మైనర్ బాలిక (17)పై ముత్తాలో వరాజు అనే యువకుడు ఉన్నత పాఠశాల వద్దకు ఎత్తుకెళ్ళి అత్యాచారానికి పాల్పడ్డాడు. |

| వ. నెం. | స్థలము | అత్యాచార స్వభావం | తేదీ/సంఘటన వివరాలు |
|---|---|---|---|
| 14. | గుంటూరు | మహిళపై యాసిడ్ దాడి | 19.06.09 నూజిండ్ల మండలం మృత్యుంజయపురంలో తన కామవంచ తీర్చ లేదనే నెపంతో జెడ్డా వెంకటేశ్వర్లు, దేవినేని లక్ష్మమ్మపై యాసిడ్‌తో దాడి చేశాడు. |
| 15. | మెదక్ | మైనర్ బాలికపై అత్యాచారం బెదిరింపులు | 20.06.09 శివ్వంపేట మండలం దొంత గ్రామానికి చెందిన ఓమైనర్ బాలిక (15)ను వరుసకు బావ అయిన మురళి బెదిరించి, అత్యాచారం చేసి, ఎవరికైనా తెలిపితే నిన్ను, నీ తల్లి, దండ్రులను చంపుతానని బెదిరించాడు. పెళ్ళిచేసుకోమని అడుగగా నిరాకరించాడు. |
| 16. | కృష్ణా | వివాహితపై సామూహిక అత్యాచారం | 20.06.09 పెనుగంచిప్రోలు మండలం, గుమ్మడిదుర్రు గ్రామంలో వివాహిత మహిళపై సామూహిక అత్యాచారం చేసి, అచేతనంగా వదిలేసిన దుండగులు తరువాత ఆమె మరణించింది. |
| 17. | కృష్ణా | కులదూషణ | 21.06.09 జూలపల్లి మండలం, వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన జుట్టు దుర్గమ్మను అదే గ్రామానికి చెందిన దంగ్యాలు, తిరుపతిరావు కులం పేరుతో దూషించాడు |
| 18. | మహబూబ్‌నగర్ | హత్య | 21.06.09 ఉట్కూరు (మం) నిడుగుర్తి గ్రామానికి చెందిన వలసకూలీ నన్యానాయర్ (60)ను ముంబాయిలో కొట్టి చంపిన కుర్వ సురేంద్ర అనే గుంపుమేస్త్రీ. |
| 19. | హైదరాబాద్ | కులదూషణ | 21.06.09 డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఎపిఎన్‌జిఓసి గచ్చిబౌలి గృహ నిర్మాణ సంఘం డైరెక్టర్‌గా ఉన్న పి.రంగాను ఎన్.ఎం.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో రేడియో గ్రాఫర్‌గా పనిచేస్తున్న జివిసడమ్ చౌదరి కులం పేరుతో దూషించారు. |
| 20. | గుంటూరు | సామూహిక అత్యాచారం | 22.06.09 మాచవరం మండలం ఆర్‌టిసి బస్టాండ్‌లో మతిస్థిమితం లేని 30 ఏళ్ళ మూగ గిరిజన మహిళ అచ్చమ్మపై సామూహిక అత్యాచారం చేసిన ఇరువురు దుండగులు. |
| 21. | గుంటూరు | సామూహిక అత్యాచారం | 23.06.09 రాజుపాలెం మండలం, పెదనెమలిపురి గ్రామంలో నివాసముంటున్న బాణావత్, లక్ష్మీబాయ్ (50)పై సామూహిక అత్యాచారం చేసిన దుండగులు. |
| 22. | హైదరాబాద్ | అత్యాచారయత్నం యాసిడ్‌దాడి | 23.06.09 ఖమ్మం జిల్లా భద్రాచలం ప్రాంతానికి చెందిన గుగ్లోతు మంత్ర (30) సికింద్రాబాద్ ప్రాంతంలో పాట్ మార్కెట్‌లో నిర్మాణ దశలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో కూలీపనికి వెళ్ళేది. నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న శంకర్ (35) తన కోరిక తీర్చమని వేధించేవాడు. నిరాకరించిన ఆమెపై తన స్నేహితుడైన కారుడ్రైవర్ ఉపేందర్ (25) సహాయంతో అత్యాచారానికి ప్రయత్నించగా, ప్రతిఘటించిన ఆమెపై యాసిడ్‌దాడి చేశారు. |
| 23. | హైదరాబాద్ | అత్యాచార యత్నం | 23.06.09 అనంతపురం జిల్లా కెపిహెచ్‌బి కాలనీలో నివసించే యువతి (20) ఉద్యోగం కోసం హైదరాబాద్‌రాగా, ఉద్యోగం ఎరచూపి, మత్తు మందు ఇచ్చి ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడిన తేజ, ప్రవీణ్‌లు. |
| 24. | గుంటూరు | దాడి | 22.06.09 బాపట్లటౌన్, చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామంలో దళిత మహిళ రవీంద్రపై అదే గ్రామానికి చెందిన గౌడ కులస్తులు కులంపేరుతో దూషించి దాడి చేశారు. |
| 25. | కరీంనగర్ | దాడి | 03.07.09 కోరుట్ల రూరల్ మండలములోని సర్వరాజ్‌పూర్ గ్రామంలో దళిత కుటుంబంపై గ్రామ సర్పంచ్ దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాదితుడు బాలుక నర్సయ్య వివరాల ప్రకారం తన పెద్ద కుమారుడు గల్ 9 నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అంతక్రియలకు ఖర్చు పెట్టిన రూ॥ 800/– ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో పాటు తన కుటుంబ సభ్యులపై నానా దుర్భాషలు ఆడుతూ దాడి యత్నానికి పాల్పడ్డారని బాదితుడు వివరించారు. |

| వ. నెం. | స్థలము | అత్యాచార స్వభావం | తేదీ/సంఘటన వివరాలు |
|---|---|---|---|
| 26. | తూర్పుగోదావరి | దళిత మైనర్‌బాలికపై అత్యాచారం | 04.07.09 దళిత మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన సంఘటన కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. దీనికి సంబంధించి కిర్లంపూడి ఎస్.పి. పుల్లారావు తెలిపిన వివరాల ప్రకారం గోనేడ గ్రామం ఎస్సీ కులానికి చెందిన బాలికను అదే గ్రామం కాపు కులానికి చెందిన యాలాం శివ గురువారం రాత్రి ఎస్సీ పేటకు ఆనుకుని ఉన్న పొలం ముఖంతానికి బాలికను తీసుకెళ్లి అత్యాచారం జరిపాడు. బాదితురాలు ఫీర్యాదుమేరకు ఎస్‌పి కేసునమోదు పెద్దపురం డిఎస్పీ ఎం.వి.రమణరావు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. |
| 27. | కృష్ణా | సామూహిక అత్యాచారయత్నం | 05.07.09 గుడివాడ ఎన్టీఆర్ కాలనీలో మైనర్ బాలిక (13)పై గ్యాంగ్ రేప్‌నకు యత్నించిన ముగ్గురు యువకులపై శనివారం కేసు నమోదైంది. మైనర్ బాలిక మరో ఇద్దరు చిన్నారులతో కలిసి వెళ్లుతుండగా విష్ణుమూర్తి, పెద్దిరాజులు మరో ఇద్దరు యువకులు కలిసి బాలికను బలవంతంగా స్థానిక పాఠశాల పైకి తీసుకెళ్లారు. అత్యాచార యత్నం చేయగా బాలిక పెద్దగా కేకలు వేసింది దీంతో స్థానికులు వచ్చి వీరి ముగ్గురిని దేహశుద్ధిచేసి పోలిసులకు అప్పగించారు. |
| 28. | తూర్పుగోదావరి | కులం పేరుతో దూషణ | 03.07.09 కాజులూరు మండలం మంజేరు గ్రామం సర్పంచ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదైనట్లు గొల్లపాలెం పోలీసులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన పరాల సుబ్రహ్మణ్యం పంటచేలో గ్రామ సర్పంచ్ గండిపాపయ్య కుమారుడు మణికంఠ తన టాక్టర్‌లో దమ్ముచేశారు. వారిద్దరి మధ్య వివాదం చోటు చేసుకుంది. ఆగ్రహించిన గండిపాపయ్య పరాల సుబ్రమణ్యం, గుండెలపై చెయ్యివేసిగెంటి వేయడమే కాకుండా కులంపేరుతో దూషించడం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపాలెం ఎస్సై వాసం శెట్టి వెంకటరమణ కేసు నమోదు చేశారని. |
| 29. | చిత్తూరు | కులదూషణ, దాడి | 05.07.09 శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దళితులపై అగ్రవర్ణాల పెత్తనం ఇంకెంతకాలం కొనసాగాలని ఆదివారం జరిగిన మాల మహానాడు సమావేశంలో వ్యక్తులు ప్రశ్నించారు. గ్రామ అగ్రకులానికి చెందిన గాలి రాజగోపాల్ నాయుడు కుటుంబం పథకం ప్రకారం దొంగతనం మోపి కులంపేరుతో దూషిస్తూ దాడిచేసి ఆసుపత్రిపాలు చేశారని పంచాయితీలో అందరూ చూస్తుండగా కులంపేరుతో దూషించటం రాయితో ముఖం పగల గోట్టటం, అడ్డోచ్చిన భార్య, అమ్మ, కుమారుడు పురుషోత్తంలపై దాడి |
| 30. | తూర్పుగోదావరి | కులదూషణ | 11.07.2009 గొల్లప్రోలు పిఠాపురం మండలం పరిధిలో గల పెంటపాటి నరసింహాచార్యులు పోలంలో రాగం కృపానందం పోలం పనులు నిర్వహిస్తుండగా గొల్లప్రోలు గ్రామానికి చెందిన పడాల బాబురావు అతనిపై దౌర్జన్యం చేయడమే కాకుండా కులం పేరులో దూషించి గాయపరిచినట్లు దూషించి గాయపరిచినట్లు పోలీసులకు బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడు బాబురావుపై అట్రాసిటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై డిఎస్ఎస్ రాజు తెలిపారు |
| 31. | కృష్ణా | కులదూషణ | 11.07.2009 జగ్గయపేట మండలంలోని జయంతిపురం గ్రామానికి చెందిన పలువురు ఎస్‌సిలు తమను ఆమోదస్టీల్ యాజమాన్యం కులంపేరులో దూషించి అవమానపర్చారని చిల్లకల్లు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మరొక ఫిర్యాదులో యండ్రాలి గోపయ్య, ధర్మయ్యలను స్టీల్ ప్యాక్టరీ ప్రతినిధులు తూళ్లూరు వీర భద్రారెడ్డి, చిలకమర్రి కృష్ణచార్యులు అడపా వెంకట రెడ్డి కులం పేరుతో దూషించారు. |
| 32. | మహబూబ్‌నగర్ | దాడి | 10.07.09 తలకొండపల్లి మండలం రావిచేరు గ్రామానికి చెందిన దళిత వరమంద యాదయ్యలను కులంపేరుతో దూషించి విచక్షణారహితంగా మూకుమ్మడిగా దాడి చేసి |

| వ. నెం. | స్థలము | అత్యాచార స్వభావం | తేది/సంఘటన వివరాలు |
|---|---|---|---|
| | | | తలలు పగులగొట్టమే కాకుండా అడ్డువచ్చిన దళిత మహిళలను కూడా కొట్టినవారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డివిజన్ నాయకులు కోమ్ము బారల్, బి. రాములు, ఎల్లయ్యలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆ గ్రామంలో జరిగిన కులాంతర వివాహానికి సహకరించడాన్ని జీర్ణించుకోలేని కొందరు అగ్రకులం వారు మూకుమ్మడి దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. |
| 33. | వరంగల్ | మైనర్ బాలికపై | 14.07.09 గోవిందరావు పేట మండలం పరిధిలోని పాల్‌నాగారం గ్రామంలో నివాసం |
| | | అత్యాచారం, | ఉంటున్న బుడిగజంగం కులానికి చెందిన పర్వతం రాములు, సావిత్రిల చిన్న కుమార్తె |
| | | బెదిరింపులు | అమృతను కుమారుడి ఇంట్లో ఉంచి పనిమీద ప్రక్కరాష్ట్రమైన మహారాష్ట్రకు వెళ్ళారు. ఇదే అదునుగా బావించిన అదే గ్రామంలోని కామాంధుడు వంక లక్ష్మీనారాయణ గత ఏడాది దసరా పండుగ ముందురోజు మైనర్ బాలిక అమృత (12) బహిర్భూమికి వెళ్లిన క్రమంలో సమయం కోసం వేచి ఉన్న లక్ష్మీనారాయణ బాలికపై అత్యాచారం చేశారు. ఈ విషయాన్ని బయటకు చెబితే నీ తల్లీ దండ్రులను తమ్ముడిని చంపివేస్తామని బెదిరించిచడంతో తనకు జరిగిన అన్యాయాన్ని బయటపడితే తాము జైలుపాలు అవుతామని బయపడి పెద్దమనుషులను ఆశ్రయించారు. బాలిక శీలం ఖరీదు రూ॥35 వేలుగా నిర్ణయించి తీర్మానం చేసినట్లు తెలిసింది. చట్టప్రకారం చర్య తీసుకుంటామని ములుగు సి.ఐ. బోనాల కిషన్ తెలిపారు. ఈ విషయాన్ని వెలుగులోకి రాకుండా శీలానికి వెలకట్టిన పెద్దమనుషులపై కూడా కేసు నమోదు. చేసిన చర్య తీసుకున్నారు. |
| 34. | నెల్లూరు | కులదూషణ | 13.07.09 బుచ్చిరెడ్డిపాలెం మండలం బుచ్చిపెద్దూరులోని గొల్లపాలెంకు చెందిన వరికూటి బాలకేశవులు అనే వ్యక్తిని అదే ప్రాంతానికి చెందిన గూడూరు కాంతమ్మ, బందువులు కులంపేరుతో దూషించారని బుచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బుచ్చి యస్.ఐ. పి. సుబ్బారావు తెలిపారు. బుచ్చి డియల్‌యస్ఆర్ ప్రభుత్వహైస్కూల్‌లో హిందీ ఉపాద్యాయుడుగా పనిచేసున్న బాలకేశవులు కాపురముంటున్న పెద్దూరులోని గొల్లపాళంలో మంచినీటి కోసం ఆ వీదిలోని కుళాయి వద్దకు వెళ్ళగా ఏర్పడిన ఘర్షణలో అదే ప్రాంతానికి చెందిన కాంతమ్మ, శివకుమార్, హేమ, ఉమల మధ్య ఘర్షణ ఏర్పడిందని ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. |
| 35. | వరంగల్ | అత్యాచారం | 14.07.09 మహబూబాద్ డివిజన్ కురవి మండలంలోని గుండ్రాలమడుగు తండాకు చెందిన బోడదుబ్లి అనే గిరిజన మహిళపై దుండగులు అత్యాచారం చేశారు. ఈ మహిళ కుటుంబ పోషణ కోసం రైళ్ళలో పల్లీలు అమ్ముకుంటూ జీవనం గడుపుతుంది. |


మీ అభిప్రాయాలను ఈ క్రింది చిరునామాకు పంపండి.

**సాక్షి హ్యూమన్ రైట్స్ వాచ్, ఎ.పి.**

**ఇం.నెం. 10-3-129, 2వ అంతస్తు, టీచర్స్ కాలనీ,**

**ఈస్ట్‌మారేడుపల్లి, సికింద్రాబాద్ - 500 026.**

**ఫోన్ : 040- 65440969, ఫ్యాక్స్ : 040- 27737086**

ఇ-మెయిల్ sakshi_ap@satyam.net.in

వెబ్‌సైట్ : www.sakshiap.org **Toll Free Dalit Call No - 18004255535, 27737093**



Published by **V. Nanda Gopal,** Director, Sakshi Human Rights Watch, A.P. Secunderabad - 500 026.